సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 11 డిసెంబర్ 2024 | పేజీలు 11

# 16 నుండి జనవరి 14వ తేదీ వరకు ధనుర్మాసం

### డిసెంబరు 17వ తేదీ నుండి సుప్రభాతం స్థానంలో తిరుప్పావై

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానుంది. ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుండి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామి వారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారు.

**ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం..** పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.

**ఆండాళ్ తిరుప్పావై పారాయణం..** 12 మంది ఆళ్వార్లలో ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయం లో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

# కావమ్మా.. నీ నగలు ఎక్కడమ్మా ?

### బోసిపోయిన పెళ్లి మండపం గంగమ్మ





**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం పెండ్లిమండపం ఏడు గంగలు జాతరసందర్భంగా కావమ్మకు శ్రీకాళహస్తి పట్టణం స్థానికులు. ఇతర ప్రాంతాలు దాతలు కావమ్మకు సమర్పించిన నగలు లేక. కావమ్మకు అలంకరించకుండా కావమ్మ బోసిపోవడం జరిగింది. దీనికి కారకులు తగిన మూల్యం చెల్లించక తప్పదని శ్రీకాళహస్తి పట్టణం ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఏడుగంగమ్మ జాతర ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో వైభవంగా జరుగుతుంది. ప్రతి సంవత్సరం జాతర కమిటీలు ప్రతి వీధిలో గంగమ్మకు ఇచ్చిన నగలు అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తారు. అయితే ఈ సంవత్సరం శ్రీకాళహస్తి పట్టణం పెండ్లి మండపం గంగమ్మ. కావమ్మకు నగలు అలంకరించకుండా కొంతమంది స్వార్థపరులు కాలయాపన చేశారు. గంగమ్మను కూడా రాజకీయం చేసి నగలు

మిగతా 2లో

# తుడా చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో..!



**చైర్మన్ రేసులో మబ్బు దేవనారాయణరెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో టీడీపీ నాయకులు ఎదురుచూస్తున్నారు. తుడా చైర్మన్‌గా టీడీపీ నేత మబ్బు దేవనారాయణ రెడ్డి నియమితులయ్యే అవకాశం కనిపిస్తోంది. చైర్మన్ రేసులో మబ్బు దేవనారాయణరెడ్డితోపాటు డాలర్స్ దివాకర్ రెడ్డి, శంకర్ రెడ్డిలతో పాటు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పేరు కూడా వినిపిస్తోంది. అయితే ఈ రేసులో మబ్బు దేవనారాయణరెడ్డి ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. ఇంకా మిగిలి ఉన్న పోస్టుల భర్తీపై అధిష్టానం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ ప్రాధాన్యత కలిగినది. ఎమ్మెల్యే టికెట్‌దక్కని వారు ఈ నియామక పదవిని దక్కించుకోవాలని ఆశిస్తూ ఉంటారు. మబ్బు దేవ నారాయణ రెడ్డి రాజకీయ నేపద్య కుటుంబం నుంచి వచ్చారు. వీరికుటుంబం దీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో సేవలందించింది. తిరుపతి ఎమ్మెల్యేగా దివంగత మబ్బు రామిరెడ్డి అందించిన సేవలు తిరుపతి ప్రజలు ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటారు. ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో ప్రజలతో నిత్యం మమేకమయ్యే నాయకుడిగా మబ్బురామిరెడ్డికి పేరు ఉంది. ఆయన కుమారుడైన తన తండ్రి తర్వాత కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. అయితే కాంగ్రెస్ పార్టీలో నాడు ఆయనకు టికెట్ దక్కలేదు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీ బలహీన పడటం, ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన పరిస్థితుల్లో మబ్బు దేవనారాయణ రెడ్డి

మిగతా 2లో

# గోకులం షెడ్ల నిర్మాణ పురోగతిపై శ్రద్ధ పెట్టండి

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పాడి పశువుల సంక్షేమానికి చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణంలో కొన్ని మండలాలలో పురోగతి తక్కువగా వుందని షెడ్ల నిర్మాణ పురోగతి పై శ్రద్ధ పెట్టి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళ వారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గోకులం షెడ్ల నిర్మాణ పురోగతి పై పశుసంవర్ధక శాఖ ఏడీలు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీ డి లు, ఏపీఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణం ను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందని,ఈ కార్యక్రమాన్ని సజావుగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు, ఏపీడీలు, ఏపీఓలు సమన్వయంతో పనిచేసి మండలాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇదివరకే గోకులం షెడ్ మంజూరు చేసినా నిర్మాణాలు చేపట్టని వారికి పది రోజుల్లో నిర్మాణాలు మొదలుపెట్టేలా అవగాహన కల్పించి పనులు ప్రారంభించాలని లేనిపక్షంలో మంజూరైన షెడ్లను రద్దు చేయడం జరుగుతుందని వారికి తెలియజేయాలన్నారు. షెడ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలన్నారు. బిల్లులు అప్లోడ్ చేసిన వెంటనే నిధులు వారి ఖాతాలకు జమ కావడం జరుగుతున్నదని

మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధిలో రెవెన్యూ సదస్సులు కీలకపాత్ర పోషిస్తాయి

### రెవెన్యూ సదస్సులలో 1046 అర్జీలు... కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవిన్యూ సదస్సులని జిల్లా వ్యాప్తంగా జరుగుచున్న రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి మంగళవారం తిరుపతి జిల్లాలో చంద్రగిరి శాసన సభ్యులు పులిపర్తి నాని పాకాల మండలం వల్లివేడు గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా చాలా కాలంగా పరిష్కారం కాని భూసమస్యలను పరిష్కరించుకొనుటకు చక్కటి అవకాశం అని తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జలసుధీర్‌రెడ్డి బోనుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని మారుమూల ఉన్న ప్రాంత వాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ చిల్లకూరు మండలం గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని, రెవెన్యూ, భూ సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక రెవెన్యూ సదస్సులని ఈ అవకాశాన్ని సదరు గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా మంగళవారం 49 గ్రామసభలను నిర్వహించారన్నారు. జిల్లాలో నేడు జరిగిన

మిగతా 2లో

## కావమ్మా నీ నగలు ఎక్కడమ్మా ?

(మొదటిపేజీ తరువాయి)



అలంకరించకుండా చేశారు. దీనికి సంబంధిత వ్యక్తులు మూల్యం చెల్లించక తప్పదని బహిరంగంగా తెలిపారు. మంగళవారం సాయంత్రం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పెళ్లి మండపం గంగమ్మకు సరే సమర్పించడానికి అంగ రంగ వైభవంగా వచ్చారు. అమ్మవారికి నగలు అలంక రించలేదని కారణాలు తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొందరలో పెండ్లి మండపం గంగమ్మ నగలు స్వాధీనం చేసుకుని కమిటీకి అప్ప చెబుతామని. గత పాలకులకు తగిన గుణపాఠం చెప్పి తీరుతామని తెలిపారు.

## విద్యుతో పాటు క్రీడలలో రాణించాలి : డీఎస్డిఓ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి విద్యను అభ్యసిస్తూ క్రీడారంగంలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి షేక్ సయ్యద్ సాహెబ్ అన్నారు. భాష్యం ప్రీమియర్ లీగ్ 2024 ఇంటర్ జోనల్ క్రికెట్ సెమీ ఫైనల్స్ అండ్ ఫైనల్స్ జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం కేవీఎస్ గ్రౌండ్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి షేక్ సయ్యద్ సాహెబ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో సమయస్ఫూర్తితో ఆడి జట్టు విజయానికి కృషి చేయాలని సూచించారు. ఓడిన వారు కృంగి పోకుండా మరల ప్రయత్నిస్తే విజయం తప్పకుండా వరిస్తుందని తెలియజేశారు. క్రీడల శారీరక మానసిక ఆరోగ్య అభివృద్ధికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఐక్యతతో వ్యవహరిస్తే భవిష్యత్తులో ఏ రంగంలోనైనా రాణించగలరని, భాష్యం విద్యాసంస్థలు చదువుకు ఎంతో ప్రధాన తీస్తున్నారని అంతే ప్రాధాన్యతతో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న యాజ మాన్యాన్ని అభినందించారు. భాష్యం ప్రీమియర్ లీగ్ 2024 ఇంటర్ జోనల్ క్రికెట్ సెమీ ఫైనల్స్ అండ్ ఫైనల్స్ లో ప్రీమియర్ లీగ్ విన్నర్ గా మదనపల్లి శాఖ రన్నర్ గా తిరుపతి 1 శాఖ నిలిచింది. విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హక్కులకై పోరాడు:హెచ్.ఎం కేశవులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుండి రాజ్యాంగ బద్ధంగా ప్రతి పౌరుడికి లభించిన హక్కుల సాధనకై పోరాడటం అలవర్చుకోవాలని డీ.ఎం.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు పేర్కొన్నారు. మంగళ వారం జాతీయ మానవ హక్కుల దినోత్స వాన్ని పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక హక్కులకోసం పోరాడుతూ పౌరవిధులపై బాధ్యతగా మెలగాలని సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయిని హరిత విన్నవించారు.



## జర్నలిస్టులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** సమాజంలో నిత్యం జరిగే అనేక సంఘటనలను యదార్థంగా ప్రజలకు ప్రభుత్వాలకు అందించే ప్రజాస్వామ్య రక్షకులైన జర్నలిస్టుల పైన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం వారి ప్రైవేటు గుండాలు కలిసి విచక్షణారహితంగా దాడి చేయడం క్షమించరాని నేరమని తిరుపతి రూరల్ మండలం సాయినగర్ పంచాయితీ సర్పంచ్ డి.వి.రమణ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తమ విధినిర్వహణలో భాగంగా వెళ్లిన జర్నలిస్టులను పట్టపగలు నడిరోడ్డు పైన బరితెగించిన ప్రైవేటు గుండాలు దాడి చేయ డం కెమెరాలను విరగొట్టడం హత్యా ప్రయత్నం కూడా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తునని తెలియజేశారు. సమాజాన్ని తీర్చిదిద్దే పవిత్రమైన విద్యాలయమైన ఒక యూనివర్సిటీ ఆవర ణంలో ఇలాంటివి జరగడం మంచిది కాదని, ఇందులో ప్రత్యక్షంగా పాల్గొన్న వారిని, ప్రోత్స హించిన వారిని అందరి పైన పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు కూడా తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

## జన్మస్థల శివాలయానికి సీలింగ్ ఫ్యాన్లు విరాళం

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచాయతీ రేకలచేను గ్రామ సమీపంలో గల శ్రీ జన్మస్థల శివాలయానికి భక్తుల సౌకర్యార్థం తిరుపతికి చెందిన ప్రసిద్ధ ఎలక్ట్రానిక్ షోరూం రాయలసీమ ఏజెన్సీస్ అధినేత, రోటరీ క్లబ్ మెంబర్ సుదర్శన్ రాజు 25 సీలింగ్ ఫ్యాన్లను విరాళంగా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ తిరుపతికి సమీపంలో విశాలామైన,ఆహ్లాదకర వాతావరణంలో దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీ జన్మస్థల క్షేత్రాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం తనవంతు విరాళంగా 25 సీలింగ్ ఫ్యాన్ లను ఇవ్వడం జరిగిందని, దూర దృష్టితో ప్రణాళిక బద్ధంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ట్రస్ట్ చైర్మన్ కొర్లకుంట గురునాథరెడ్డి, కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల సోమేశ్వర్ తదితరులు దాత సుదర్శన్ రాజుని ప్రత్యేకంగా అభినందించారు.



## తుడా చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో..!

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే స్థాయి నాయ కుడు అయినప్పటికీ తెలుగుదేశం పార్టీలో అప్పటికే పని చేసే నాయకులు ఉన్న కారణంగా, ఇతర ప్రాధాన్యత అంశాల మేరకు ఎమ్మెల్యే టికెట్‌కు ఆయన దూరంగా ఉంటూ వచ్చారు. అయితే పార్టీలో అంకిత భావంతో పనిచేస్తూ వచ్చారు. మబ్బు కుటుంబానికి తిరుపతి చంద్రగిరి శ్రీకాళహస్తి నియోజకవర్గాలలో ఇప్పటికీ తమకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గం వుంది. గడచిన ఎన్నికల్లో తెలుగుదేశం ఓటమి అభ్యర్థుల విజయానికి ఎంతో కృషి చేశారు. ప్రత్యర్థి పార్టీల నాయకుల సైతం తమ ఓటమికి కారణాల్లో ఒకటిగా దేవ నారాయణ రెడ్డి వర్గం తెలుగుదేశం పార్టీకి పనిచేయడంని వెల్లడి చేయడం కూడా ఇక్కడ గమనార్హం. దేవ నారాయణరెడ్డి అటు కాంగ్రెస్ పార్టీలోనూ ఇటు తెలుగుదేశం పార్టీలోనూ హుందా రాజకీ యాలను చేస్తూ వచ్చారు. తిరుపతిలో కూటమి పొత్తులో భాగంగా ఎమ్మెల్యే స్థానం జనసేనకు వెళ్లడం ఆ పార్టీ అభ్యర్థి తిరుపతిలో విజయం సాధించడం తెలిసిందే. టీటీడీ పాలకమండలి నియా మకంలో గుర్తింపు కలిగిన తిరుపతి స్థానిక నేతలకు అవకాశం దొరకలేదు. మరో ప్రాధాన్యత కలిగిన తిరుపతి నగర పాలక సంస్థ ప్రతిపక్ష వైసిపి అధికారంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. తిరుపతి నియోజవర్గంలో అలాగే జిల్లాలో తెలుగుదేశంపార్టీ కోసం పనిచేసిన ముఖ్యనాయకులు కార్యకర్తలకు తుడాలో అవకాశం కల్పిం చే దిశగా తెలుగుదేశం పార్టీ అధినేత కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీలో కీలక నేతల్లో ఒకరైన మబ్బు దేవనారాయణ రెడ్డికి తుడా చైర్మన్ పదవి ఖాయమని ప్రచారం జరుగుతోంది. సంక్రాంతి పండుగలోపు కూడా చైర్మన్ పదవి నియామకం జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆశావహులు ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. తిరుపతి నగరంలో తెలుగుదేశం పార్టీ తన బలాన్ని కోల్పోకుండా కేడర్‌ను సంతృప్తి పరిచే దిశగా తుడా చైర్మన్ పదవి వీలైనంత త్వరగా భర్తీ చేయాలని పార్టీ పెద్దలు తలపోస్తున్నట్లు తెలుస్తోంది. తుడా చైర్మన్ పదవి మబ్బు దేవ నారాయణ రెడ్డికి ఇవ్వడమే సముచితమని టిడిపి నాయకులు, కార్య కర్తలు అభిప్రాయపడ్డారు. తిరుపతి నగరంలో ప్రతి డివిజన్‌లోనూ అలాగే శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకర్గాల్లో పార్టీ నేతలు కార్య కర్తలు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

## గోకులం షెడ్ల నిర్మాణ పురోగతి పై శ్రద్ధ పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

ఈ విషయం మిగిలిన లబ్ధిదారులకు తెలియడం ద్వారా షెడ్ల నిర్మాణం త్వరితగతిన ప్రారంభించేందుకు అవకాశాలు ఎక్కువగా కలవని ఈ దిశగా అధికారులందరూ క్షేత్ర స్థాయిలో సమిష్టిగా పని చేయాలన్నారు. మండలానికి మంజూరైన గోకులం షెడ్ ల నిర్మాణంలో నిర్మాణాలు చేపట్టనిచోట అవి రద్దుచేసి ఆసక్తి ఉన్న పాడి రైతులకు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణంపై గ్రామసభలను నిర్వహించి ప్రజాప్రతినిధుల సమన్వ యంతో అవగాహన తీసుకురావాలని ఈ విషయంలో మండల స్థాయి లో గల పశుసంవర్ధక శాఖ సహాయకులను పూర్తిగా భాగస్వామ్యం చేసి రైతులతో స్వయంగా వెళ్లి మాట్లాడి నిర్మాణాలు జరిగేలా మరింత బాధ్యత తీసుకోవాలని ఆదే శించారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓ లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో డ్వామా పిడి రవికుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో రెవెన్యూ సదస్సులు కీలకపాత్ర పోషిస్థాయి

(మొదటిపేజీ తరువాయి)

రెవెన్యూ సదస్సులో స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 3919 అర్జీలు అందాయని అందులో నేడు 1046 అర్జీలు వచ్చాయని అందులో రీ సర్వే పై -48, ఫామ్ 22 ఏ పై -15, హౌస్ సైట్స్‌పై 249, ఆర్ఓఆర్‌పై -507, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -73, ఇతర విషయాల సంబంధించి- 12 అర్జీలు వచ్చాయని తెలిపారు. కొన్నిసమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించబడ్డా యని, మిగిలిన అర్జీల సమస్యలను కాలపరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

## సంచార జాతుల సమస్యలను పరిష్కరించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** సంచార జాతుల అభివృద్ధి మండలి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళవారం సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు చిత్తూరు తిరుపతి జిల్లాల శ్రీదేవిని కలిసి సంచార జాతుల సమస్యలను వివరించడం జరిగిందన్నారు. అన్ని మండలాల్లో ఉన్న 37 కులాల సంచార జాతుల వారు అర్హులైన ప్రతి సంచార కులాలకు స్వీట్ ప్రోగ్రాం నిధులను తక్షణమే ఇప్పించాలి.జాతీయ కమిషన్ ద్వారా గుర్తించబడ్డ 36 సంచార కులాలకు డిఎన్టి సర్టిఫికెట్లను ఇవ్వాలి.సంచార కులాల పేర్లతో దూషిస్తూ అవహేళన చేస్తూ మా మీద భౌతిక దాడులు జరుగుతున్నాయన్నారు. కాబట్టి రక్షించట్టం కల్పించాలి. ప్రతి మండలానికి డిఎన్టి భవనాలను నిర్మించి ఇవ్వాలి,కుల వృత్తుల మీద ఆధారపడ సంచార కులాలకు సబ్సిడీతో కూడిన రుణాలను ఇవ్వాలి.సంచార కులాల జనాభా లెక్కల త్వరగా పూర్తి చేసి కేంద్ర నుంచి వచ్చే పథకాలకు మమ్మల్ని అర్హులను



చేయగలరు. అని వినతి పత్రంతో పాటు సంచార కులాల వారికి రావలసిన గవర్నమెంట్ పథకాలను ఇప్పించాలని కోరడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో సంచార జాతుల అభివృద్ధి మండలి ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటారి రవీంద్ర, రాష్ట్ర కోశాధికారి సుబ్రహ్మణ్యం, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సంపంగి, గోవింద,రాష్ట్ర ఉప కార్యదర్శి వూటు కోట వెంకటరమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు తోట ఈశ్వర్, రాజన్న, రాష్ట్ర మహిళా కోశాధికారి మల్లికా, తిరుపతి జిల్లా అధ్యక్షురాలు తుపాకుల నిరోషా, గంగవరం మండల అధ్యక్షురాలు స్రవంతి, పుష్ప,రాధమ్మ పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో నిలపాలి

### నాయకులకు సుగుణమ్మ పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదులో పార్టీ నాయకులు కీలకంగా వ్యవహరించి భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి, మన్నూరు సుగుణమ్మ పిలుపునిచ్చారు. రాష్ట్రం పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం సుగుణమ్మ నివాసం వద్ద 26 డివిజన్ నుంచి 50వ డివిజన్ పాటుతో శెట్టిపల్లి, తిరుమల, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వ హించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అక్టోబర్ 10న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని సుగుణమ్మ తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు చేపడుతున్న సభ్యత్వ నమోదుకి 15 రోజులు మాత్రమే సమయం ఉందని, త్వరగా సభ్యత్వ నమోదును పూర్తి చేసి ఇదేం కర్మ, బాదుడే బాదుడు, మహిళా శక్తీ కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించి రాష్ట్రంలోనే మొదట స్థానంలో నిలిపేం దుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్ సి మునికృష్ణ, అన్నా అనిత యాదవ్, నగర టిడిపి అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు దంపూర్ భాస్కర్ యాదవ్, మబ్బు దేవ నారాయణ రెడ్డి, ఊట్ల సురేంద్ర నాయుడు, మన్యం శ్రీనివాసులు, అన్నా రామకృష్ణ, పుష్పవతి యాదవ్, ఆర్పి శ్రీనివాసులు, మహబూబ్ బాషా, కుమారెమ్మ వివిధ డివిజన్లో అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



## తహసిల్దార్‌ని కలసిన హ్యూమన్ రైట్ ప్రతినిధులు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్ చిల్లకూరు మండలం ప్రతినిధులు తహసిల్దార్‌ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఉదయం నూతన మండల కమిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాసులు, మహిళా అధ్యక్షులుగా వేముల సమితిలను నియమించారు. ఆల్ ఇండియా కౌన్సిల్‌ఆఫ్ హ్యూమన్ రైట్ ప్రెసిడెంట్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో చిల్లకూరు మండల ఎమ్మార్వో శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో వీరి వెంట నెల్లూరుజిల్లా ప్రెసిడెంట్ శ్యామలమ్మ, కలువాయి ప్రెసిడెంట్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## నాగబాబుకు అమాత్య పదవితో సంబరాలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** మెగా అభిమానుల రథ సారథి, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యర్శి కొణిదల నాగబాబుకు రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి హెూదా కల్పిస్తుండడంపై జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నాగబాబుకి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతూ బాధ్యతలు చేపట్టాక బలహీన వర్గాలకు న్యాయం చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడేలా ఆయన ముందుకు వెళ్తారన్న నమ్మకం ఉందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ పిఓసి మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాగార్జున, వంశీకృష్ణ, సాయి, సనత్, వెంకటేష్, లీగల్ సెల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కనక వల్లెమ్మకు నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాత గుంట గ్రామానికి చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు ముని కృష్ణారెడ్డి పెద్దమ్మ కనక వల్లెమ్మ సోమవారం మృతి చెందింది. మృతదేహానికి టిడిపి నాయకులు మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, మాజీ ఎంపీటీసీలు నాదముని నాయుడు, భాస్కర్ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ కుమార్, జనసేన నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, నాయకులు ఆనంద రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు వద్దకే రెవిన్యూ యంత్రాగం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర మండలం నెట్టేరి గ్రామ రెవిన్యూ



సదస్సులు కార్యక్రమంలో పాల్గొని రెవిన్యూ సమస్యలపై ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగాన్ని ప్రజల వద్దకే పంపి సమస్యలు పరిష్కారం చేయాలని ఒక మంచి ఆలోచనతో ఈ సదస్సును అమలు చేశారని ముఖ్య మంత్రి చంద్రబాబును కొనియాడారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని, భూములకు సంబందించిన సమస్యలు, ఇతర రెవిన్యూ సమస్యలు అధికారులు దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు.

## రోగులకు పండ్లు పంపిణీ

**కేవిబిపురం, మేజర్‌న్యూస్:** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌లో సమాజ సేవకులు, నిరుపేద బడుగు వర్గాలకి సహాయం అందించే దాత, తిరుపతి జిల్లా మానవ హక్కుల అధ్యక్షులు గడ్డవరం రామచంద్రారెడ్డిచే ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి డాక్టరు రమేష్ చేతుల మీదుగా హాస్పిటల్‌లో ఉన్న రోగులకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవధూత మాస్ పత్రిక ఎడిటర్ ఆనంద రెడ్డి ఫటన్ ఫరీద్ గయాజ్ చాంద్ భాషా ఎమ్మార్ మురళి సాయి రాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.




## అదుపుతప్పి మోటార్ సైకిల్ బోల్తా

**తడ, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని బోడి లింగాలపాడు గ్రామం వద్ద మోటర్ బైక్ పై వస్తున్న వ్యక్తి యూ టర్న్ తీసుకుంటుండగా మోటర్ సైకిల్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మోటార్ సైకిల్ బోల్తా పడడంతో మోటార్ సైకిల్ పై ఉన్న వ్యక్తికి గాయాలు అవడంతో స్థానికులు 108 వాహనంలో సూళ్లూరుపేట ప్రభుత్వాసుత్రికి తరలించారు. అక్కడే చికిత్స చేసుకున్నట్లు సమాచారం అయితే తడ పోలీసులకి ఎలాంటి సమాచారం అందలేదని పోలీసులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘం నూతన కమిటీ నియామకం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘం తిరుపతి జిల్లా కమిటీని నూతనంగా నియమించినట్టు చర్మకార సంఘం రాష్ట్రఅధ్యక్షుడు బుల్లా రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా పైడికత్తుల కాటయ్య,ఉపాధ్యక్షుడుగా మున్నంగి బాబు, కార్యదర్శిగా పైడికత్తుల చిన్నకాటయ్య, కోశాధికారిగా ఆదూరి దిలీప్, సంయుక్త కార్యదర్శిగా యాసారపు బాబును నియమించినట్టు ఆయన తెలిపారు. వీరికి పలువురు కులసంఘాల వారు తమ శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి : ఎమ్మెల్యే

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో ప్రజల సమస్యలపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. మండలం కేంద్రం చిల్లకూరు గ్రామంలో తాసిల్దార్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన రెవిన్యూ సదస్సులో శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఇచ్చే అర్జీలకు తప్పకుండా పరిష్కారం లభిస్తుందని, భూమిలేని నిరుపేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు కోసం ఇచ్చిన ప్రతిపాదనలు కూడా త్వరలోనే పరిష్కరించబడతాయనని తెలిపారు. ఈ సదస్సులకు ప్రతి ఒక్క అధికారి హాజరై, ప్రజలు తెలియజేసిన సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్రమీనా, పెంచలకొన దేవస్థానం మాజీ చైర్మన్ తానాంకి నానాజీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, పట్టాభిరామి రెడ్డి, రామ చంద్రా రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి రవి నాయక్, ముత్యాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎస్సై సురేష్ బాబులు పాల్గొన్నారు.



## ఐఐటీలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ :ఐఐటి డైరెక్టర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఐఐటీ ప్రాంగణం నందు రేపటి నుంచి రెండు రోజులు పాటు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ గ్రాండ్ ఫినాలేకు సిద్ధమవుతున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తిరుపతి ఐఐటీకి ఈఅవకాశం రావడం గర్వకారణమన్నారు. దేశంలో ఆవిష్కరణలు, సాంకేతికపురోగతికి నాయకత్వం వహించడానికి విద్యా మంత్రిత్వశాఖ గుర్తించిన 51 నోడల్ కేంద్రాల్లో తిరుపతి ఐఐటీ ఒకటిగా గుర్తింపబడిందన్నారు. ఇదో మైలురాయి అన్నారు. హ్యాకథాన్ ఎలైట్ టీంలు కలయికకు సాక్షమివ్వనుందని అభిప్రాయ పడ్డారు. ప్రతి బృందంలో దేశ వ్యాప్తంగా ఉన్న ఆరుగులు ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులు ఉంటారన్నారు. వీరు ఆయూష్ మంత్రిత్వ శాఖ గుర్తించిన నాలుగు క్లిష్టమైన సమ్యల ప్రకటనలకు పరిష్కారం రూపొందించటానికి పడతారన్నారు. నేటి పోటీ ఈ పోటీల్లో పాల్గొనే టీంలు వారి అసాధార సమస్య-పరిష్కారం నైపుణ్యాలను వినూత్న ఆలోచనలు ఎంపిక చేయబడుతాయన్నారు.

ప్రతి సమస్య ప్రకటనపై విజేతలకు భార ప్రభుత్వ నగదు బహుమతులను అందించి సత్కరిస్తుందన్నారు. యువతలో పరిశోధన, అభివృద్ధి, సంస్కృతిని ప్రోత్సహించటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ గ్రాండ్ ఫినాలే భారతదేశ విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి భారతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ తిరుపతి ఐఐటీ వేదికగా మాత్రమే కాకుండా దేశ పురోగతిపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపుతుందన్నారు. కొత్త తరం ఇంజనీర్లు, వ్యవస్థాపకులను పెంపొందించటంలో తిరుపతి ఐఐటీ ముందంజలో ఉందన్నారు.

## రాష్ట్ర వన్నెకుల క్షత్రియ అధ్యక్షులు సీఆర్ రాజన్‌ను కలిసిన గిరి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర వన్నియల క్షత్రియ అధ్యక్షులు సీఆర్ రాజన్‌ను చిత్తూర్ రూరల్ మండలం వాణిజ్య విభాగం అధ్యక్షులు గిరి, అనులు మంగళవారం ఘనంగా దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహనరాజ్, జిల్లా యాదవ సాధికర సంఘం అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, జిల్లా క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## అవగాహనతోనే వ్యక్తిగత వికాసం పెంపు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో వివక్ష లేకుండా ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించడానికి మానవ హక్కులపై అవగాహనతోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి సాధ్యమవుతుందని శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు తెలిపారు. శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హక్కులు దుర్వినియోగం హానికర అంశాల నుంచి రక్షణకై హక్కులను ప్రోత్సహించడానికి మానవ హక్కులు ప్రజలకు ఎలా ప్రభావితం చేస్తాయో అవగాహన కల్పించాలన్నారు. కళాశాలలో మానవ హక్కులు, సమాజాభివృద్ధి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

వ్యాసరచన పోటీలలో వై.రామాంజనేయులు, ఎస్.శ్యామ్, టి.జస్వంత్, సీనియర్స్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు, జి. కరుణాకర్, పి.శశాంక్, ఎన్.రామచరణ్ తేజ జూనియర్స్ విభాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలువుగా, పి.ధనుష్ చంద్ర, కె.శశాంక్, బి.మునిసుబ్రహ్మణ్యం వక్తృత్వ పోటీల్లో, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.సి.ఎల్.చెన్నారెడ్డి, వై.మహేశ్వరయ్య, డా.ఎం.హరికుమార్ పాల్గొన్నారు.

## నిరంకుశత్వంపై ఆర్టీసీలో పోరాటానికి మేము సిద్ధమే

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఏపిఎస్ఆర్టీసి గూడూరు డిపో ఎదుట కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్స్‌లను రద్దు చేయాలని సిఐటియు అనుబంధం సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తునప్నారు. మండళవారం కార్యక్రమానికి కెయస్ వాసులు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గూడూరు డిపో మేనేజరు ఏకపక్షంగా వ్యవహరిస్తూ సిఐటియు అనుబంధ సంస్థ స్టాఫ్‌అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘాన్ని బలహీన పరచాలని అక్రమ సస్పెన్స్ లకు పూను కుంటున్నారని, ఇది మంచిది పద్ధతి కాదని, ఇప్పటికైనా డిపో మేనేజర్ స్పందించి ఎస్డబ్ల్యూ ఎఫ్ సభ్యులు అక్రమ సస్పెన్షన్లను రద్దుచేసి వెంటనే విధులలోకి తీసుకోవాలని, అలా చేయని పక్షంలో "పోరాటానికి మేము సిద్ధమేనని" హెచ్చరించడం జరిగింది. ఇతర సంఘాలకు 1/2019 సర్కులర్ వర్తింపజేస్తూ ఎస్.డబ్ల్యు.ఎఫ్ సంఘానికి చెందిన కార్మికులను సస్పెండ్లు చేయడం దుర్మార్గమని, ఈ పోరాటం గూడూరు డిపోకె పరిమితం కాకుండా జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేయడం జరుగుతుందన్నారు. గూడూరు డిపో మేనేజరు అక్రమాలకు అడ్డుకట్టు వేయాలని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు సిహెచ్ రాము, ఎస్ఎస్వి కృష్ణ, రఘురాం, కత్తి సుబ్రహ్మణ్యం, ఎ.శీనయ్య, సుబ్రహ్మణ్యం నాగేశ్వరరావు, పి కిరణ్, సిఐటియు గూడూరు పట్టణ నాయకులు జోగి శివకుమార్, డి వెంకట్రామిరెడ్డి బివి రమణయ్య, ఎస్ సురేష్, ముత్యాలయ్య, గుర్రం రమణయ్య, భాస్కర్ రెడ్డి, బి చంద్రయ్య, పుట్టా శంకరయ్య, గండికోట మధు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీ కోట రోడ్డు మంజూరుకు కృషి చేస్తా

**– హాస్టళ్లకు రూ.1.03 కోట్లు మంజూరు చేసిన సీఎంకు ఎమ్మెల్యే ఆదిమూలం కృతజ్ఞతలు**
**– నాగలాపురం లో వేగంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు**

**పుత్తూరు, మేజర్ న్యూస్:** నాగలాపురం – చిన్న పాండూరు (వయా టీ పీ కోట) రోడ్డు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. మంగళవారం నాగలాపురం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎమ్మెల్యే పాల్గొని ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌గార్ల ద్వారా సముచిత స్థానం కల్పించేలా కృషి చేస్తానని భరోసా



కల్పించారు. ప్రతి గ్రామంలోనూ భారీ ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, తద్వారా నియోజకవర్గంలో పార్టీకి మంచి పేరు తేవాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అలాగే టీ పీ కోట రోడ్డు పనులు చేపట్టాలని ఇప్పటికే సంబంధిత శాఖ మంత్రిని, ఉన్నతాధికారులను కోరామన్నారు. అవసరమైతే ఈ రోడ్డు ఆవశ్యకతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి పనులు చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. అలాగే ఈ నెల 14న జరగనున్న ఆయకట్టు సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఘన విజయం జరిగేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో 12 ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ లకు రూ.1.03 కోట్లు మంజూరు అయ్యిందని, అందులో నాగలాపురం సంక్షేమ హాస్టల్ కు రూ.7.74 లక్షలు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే వివరించారు. తన కోరిక మేరకు నియోకవర్గంలోని 12 హాస్టల్‌లకు రూ. 1.03 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నాగలాపురం టౌన్ లో మెయిన్ రోడ్డు తరచూ గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే తప్పక సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్. ఎం సురేష్, శెల్వకుమార్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రోడ్ల విస్తరణకు అందరు సహకరించాలి

**– అధికారులు, నాయకులతో కలిసి హైరోడ్డు, గిరింపేట రోడ్డు పరిశీలన**
**– చిత్తూరులో రోడ్ల విస్తరణకు.. పార్టీలకతీతంగా సహకరించాలని వినతి**
**– ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలో ప్రధాన రోడ్ల విస్తరణకు పార్టీలకతీతంగా నాయకులు, ప్రజలు సహకరించాలని అప్పుడే చిత్తూరు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నగరంలో కట్టమంచి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి



దుర్గమ్మ గుడి వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎమ్మెల్యే.. స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి గాంధీ విగ్రహం వరకు, ఇక్కడ నుండి ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు, చౌడేశ్వరి ఆలయం నుంచి దుర్గమ్మ గుడి వరకు చిత్తూరు మాస్టర్ ప్లాన్, రోడ్డు డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం విస్తరణ పనులు చేపట్టడంపై నగరపాలక అధికారులతో చర్చించారు. ఎక్కడెక్కడ ఎంత వెడల్పు అవసరం ఉంది, మార్కింగ్ ఎక్కడ వరకు వేస్తున్నారు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై చర్చించారు. రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణ చేపట్టడంపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ముందుగా ప్రభుత్వ స్థలాలు తీసుకోవడం, కోర్టులో ఉన్న స్థలాలు ఏమి చేయాలని అంశాలపై చర్చించారు. దుర్గమ్మ గుడి వద్ద ఆలయానికి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై సమాలోచనలు చేశారు. రోడ్డు విస్తరణ పనులను సత్వరం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్మన్ కె. హేమలత, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, ఏసీపీ నాగేంద్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీసీల సంక్షేమానికి సహకరించండి

**– పెండింగ్‌లో ఉన్న బిసి సంక్షేమ పనులను పూర్తిచేయండి**
**– బీసీ సంక్షేమ, టెక్స్టైల్స్ శాఖ మంత్రి సవితను కలిసి వినతి పత్రం అందించిన బిసి నేత షణ్ముగం**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అధికార తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ సంక్షేమానికి పెద్దపీట వేసి అనేక సంక్షేమ కార్యక్రమాలను అవలంబిస్తోందని ఆ పనులను మరింత వేగవంతం చేసి బీసీలను ఆదుకోవాలని బీసీ సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం కోరారు. మంగళవారం విజయవాడలో రాష్ట్ర బీసీ సంక్షేమ, టెక్స్టైల్స్ శాఖ మంత్రి సవిత ను ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి సన్మానించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ దక్షిణాది రాష్ట్రాల ఇన్చార్జ్ షణ్ముగం మంత్రితో



మాట్లాడుతూ రాష్ట్రం లోని బీసీల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పట్ల చర్చించడం జరిగింది ముఖ్యంగా చిత్తూరు జిల్లా కేంద్రంలోని బీసీ భవనం పెండింగ్ పనులు సత్వరం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయాలని ఆ పనులు పూర్తి చేసి నెలలు గడిచిన గత ప్రభుత్వం బీసీలకు సంబంధించిన ఆ భవనాన్ని ప్రారంభించడం విస్మరించిందని. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆ భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించి తక్షణం జిల్లా కలెక్టర్ తో పాటు బీసీ సంక్షేమ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది అని ఆయన తెలిపారు అలాగే బీసీ సంక్షేమ వసతి గృహాల్లో సిబ్బంది కొరత ఉన్నందున వెంటనే భర్తీ చేయాలని మంత్రి దృష్టికి తీసు కెళ్లడంతో తప్పకుండా కొరతగా ఉన్న సిబ్బంది నియామకాలు జరుపుతామని తెలపడం జరిగింది అని అన్నారు. వీటితోపాటు బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కోరగా కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ బి సి ఎఫ్ డీ సి నిధులు రావాల్సి ఉంది అని వచ్చిన వెంటనే బడ్జెట్ కేటాయింపు జరిపి బీసీ లబ్ధిదారులకు డైరెక్టుగా రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడతామని మంత్రి సవిత తెలపడం జరిగింది షణ్ముగం తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బీసీల పక్షపాతిగా వ్యవహరిస్తూ బీసీల కోసం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజల తోపాటు బీసీ లందరూ స్వాగతిస్తున్నారని మంత్రిని అభినందించడం జరిగిందని అన్నారు.

## అమ్మవారి సేవలో కమలాపురం ఎమ్మెల్యే

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని దిగువపల్లి గ్రామంలో గల ప్రముఖ శక్తి క్షేత్రంగా



విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానానికి కమలాపురం ఎమ్మెల్యే క్రిష్ణచైతన్య రెడ్డి శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేశారు. వీరికి దేవస్థాన ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి జే.ఏకాంబరం అమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి వీరికి తీర్థ ప్రసాదాలు అందజేసి దుశ్శాలువాతో సత్కరించినారు. నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి గుంతలను వెంటనే పూడ్చండి : అధికారులకు కలెక్టర్ సూచన

**– గుడిపాల ఎంసిఆర్ క్రాస్ ఆర్ అండ్‌బి రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంఎస్ఆర్ క్రాస్ నుండి తమిళనాడు సరిహద్దుకు గల ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో ఈ అంశం ను చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా... వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ రోడ్డును పరిశీలించేందుకు మంగళవారం ఉదయం చిత్తూరు శాసనసభ్యులతో కలిసి ఆర్ అండ్ బి రొడ్డును పరిశీలించి తక్షణ చర్యల్లో భాగంగా గుంతలను పూడ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ఆర్ అండ్‌బి అధికారులకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్. చుట్టుపక్కల గ్రామస్తులందరూ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు శాసనసభ్యులతో పాటు చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పి ఆర్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్. గాంధీ, ఎ.ఎస్. మనోహర్, ఆర్ బి ఈ ఈ శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్ చౌదరి, మండల తాసిల్దారు చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో శివరాజన్, సర్పంచ్ హేమాద్రి నాయుడు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





**అభివృద్ధిని చేతల్లో చూపించే ప్రభుత్వం మాది.. ఎమ్మెల్యే గురజాల**

మాటల్లో చెప్పడమే కాదు.. అభివృద్ధిని చేతుల్లో చేసి చూపిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గుడిపాల మండలం గుడిపాల గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదని.. పల్లెల్లో సిమెంట్ రోడ్డు వేసిన పాపనపోలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. వెంగమనాయుడు ఖండిగలో రూ. సిమెంట్ రోడ్డును, ముత్తోలూరులో రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించి పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఆప్యాయంగా సత్కరించారు. మరిన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో గ్రామాలన్నీ అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. కార్యక్రమంలో చుడా చైర్మన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే గుడిపాల మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు తదితరులు. జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు తక్షణ పరిష్కారం బోనుపల్లి రెవెన్యూ సదస్సులో సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి/తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం తొట్టంబేడు మండలం, బోనుపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలలో కబ్జా కాబడిన భూములు, ప్రభుత్వ భూములు, భూ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో మండల అధికారులు మండల నాయకులు గాలి మురళి నాయుడు. గాలి చలపతి నాయుడు. మునిరజా నాయుడు. ప్రతాప్ రెడ్డి, జయచంద్ర నాయుడు. రామానాయుడు ప్రజలు పాల్గొన్నారు



## తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

### – కేంద్రానికి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి వినతి



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ శీతాకాలం సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో మంగళవారం తిరుపతి ఎంపీ ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి, తిరుమల విశిష్టతలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ప్రతి రోజూ దేశ, విదేశాల నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో తిరుపతికి రైలు మార్గం ద్వారా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే పారిశ్రామికంగా తిరుపతి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా, ఈ రైల్వే డివిజన్ ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని ఆయన అన్నారు. రైల్వే డివిజన్ ఏర్పాటుతో తిరుపతి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం తిరుపతి రీజియన్‌లో రైల్వే కార్యకలాపాల నిర్వహణ వివిధ రైల్వే డివిజన్ల మధ్య విభజనకు గురైనట్టు ఆయన చెప్పారు. అందువల్ల పరిపాలన సౌలభ్యంగా లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఆలస్యమవుతోందన్నారు. ప్రముఖ పారిశ్రామికవాడల ద్వారా ఉత్పత్తి అయ్యే సరుకు రవాణాకు సంబంధించి కూడా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వీటి అన్నింటిని పరిగణలోకి తీసుకుని బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు.

## గంగమ్మ ఆలయానికి రూ.1,01,116లు విరాళం



**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి తిరుపతికి చెందిన నాగతం, చిరంజీవిరెడ్డి, నేత్రజ్ఞ పుల్లారెడ్డి వారు మంగళవారం రూ. 1,01,116లు విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఈవో ఏ. జయకుమార్ కు దాతలు అందించారు. వీరికి గంగమ్మతల్లి దర్శనం ఏర్పాటు చేసి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, ఆలయ సిబ్బంది దాతల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మెగా పిటిఎం కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : డీఈవో

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 7న నిర్వహించిన మెగా పిటిఎం విజయవంతనికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో సహాయ సహకారాలు అందించి విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్యాలకు శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, జిల్లా ఎస్పీ, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఉపవిద్యా శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, డోనర్లు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లు సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. మీ అందరి కృషితో ఇంతటి కార్యక్రమం విజయవంతమైందని తెలియజేశారు. ప్రతి పాఠశాలకు విద్యార్థుల భవిష్యత్తుకు అండగా అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## రక్తదానంతో మరో ప్రాణానికి మరొకరికి జీవితం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి మరో ప్రాణానికి జీవితం ప్రసాదించిన వారు అవుతారని, అందులో నుంచి పుట్టిన ఆలోచన ప్రనీత్ ఫౌండేషన్ అని ఫౌండేషన్ కార్యకర్తలు తెలిపారు. ఈనెల 14న ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ పెనుమాండు పుట్టినరోజు పురస్కరించుకొని మంగళవారం మోహన్ గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రణీత్ సన్నిహితులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు కళాశాల, పాఠశాల సిబ్బంది సుమారు వందమంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ప్రణీత్ ఫౌండేషన్ విద్య, వైద్యనికి సంబంధించిన సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.




## ఆయుర్వేదం, యోగశాస్త్రం సంస్కృతి భాషకు దివ్యస్త్రాలు : విసి ప్రొ.జిఎస్ఆర్ కృష్ణమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆయుర్వేదం, యోగశాస్త్రం సంస్కృతభాష మనకు అందించిన దివ్యాస్త్రాలని, ప్రతి ఒక్కరూ ఆ నియమాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. దేశ్ కా ప్రకృతి పరిరక్షణ ప్రచారంలో భాగంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం యూనివర్సిటీ హెల్త్ సెంటర్, యోగ విజ్ఞాన విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆయుర్వేద శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ఇలాంటి వైద్య శిబిరాల నిర్వహణతో వైద్య వ్యవస్థ మంచి సందేశాన్ని అందిస్తుందన్నారు. ఆయుర్వేద విద్యా విధానం ద్వారా ఎన్నో రోగాలు చికిత్స అందించవచ్చని, తద్వారా ఎంతోమంది రోగాలను నయం చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రకృతి వరం ఆయుర్వేదమని వివరించారు. రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రామశ్రీ మాట్లాడుతూ ఇలాంటి ఆరోగ్య సంబంధిత ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆయుర్వేద వైద్య విధానానికి ఉన్న ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కలుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి నియమాలను పాటిస్తూ రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో వందమంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్స్ డా.బి.బాలదత్తాత్రేయ, డా.పి.శ్వేత, ఆయుర్వేద కన్సల్టెంట్ డా.సి.చిరంజీవి, ప్రొ.కృష్ణయ్య (రిటైర్డ్) యూనివర్సిటీ హెల్త్ సెంటర్ బృందం సభ్యులు, యోగా విజ్ఞాన విభాగం సిబ్బంది ఎన్.ఎస్.యు, జిల్లా ఆయుర్వేద డిస్పెన్సరీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# వేడుకగా నడివీధి గంగ జాతర

### – గంగమ్మకు మేయర్ దంపతులు సారె

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పెద్దకాపు వీధిలోని నడివీధి గంగమ్మకు నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష సారెను సమర్పించారు. ప్రతి సంవత్సరం నడివీధి గంగ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా మంగళవారం ఆధ్యాత్మిక నగరంలో నడివిధి గంగమ్మ జాతర వేడుకగా నిర్వహించారు. నడివీధి గంగ జాతరలో భాగంగా పల్లి వీధి గాంధీ రోడ్డు యాదవ వీధి కొర్లగుంట తోపాటు నగరంలోని పలు ప్రాంతాలలో నడివీధి గంగజాతర చేపట్టారు. ఇందులో భాగంగా మంగళవారం పెద్దకాపు వీధిలోని నడివీధి గంగమ్మకు మేయర్ దంపతులు తాతయ్య గుంట గంగమ్మ ఆలయం నుంచి మేళ తాళాలలో మంగళ వాయిద్యాలు నడుమ సారెను తెచ్చి గంగమ్మకు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాలలో భక్తులు నడివీధిలో గంగమ్మను విశేష అలంకరణలతో నిలిపారు. అమ్మవారికి అంబళ్ల పోసి హారతుల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదలను పంపిణీ చేశారు. రాత్రికి నడివీధి గంగమ్మకు కుంభం సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా మేయర్ శిరీష మాట్లాడుతూ పూర్వకాలంలో ఊరిలో మసూచి కలరా వంటి రోగాలు ప్రబలకుండా నడివీధి గంగమ్మ జాతర చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పెద్దల ఆచారాన్ని ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పెద్దలు, మహిళలు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, యాలమురి శ్రీనివాసరెడ్డి, మునయ్య యాదవ్, డాక్టర్ మునిశేఖర్, దొడ్డరెడ్డి శేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మునికృష్ణారెడ్డి, భరణి యాదవ్, హేమంత్ కుమార్, నరేంద్ర, భక్తులు పాల్గొన్నారు.



## పంచాయతీలకు పూర్వవైభవం తెచ్చిన కూటమి ప్రభుత్వం

### -పంచాయతీల అభివృద్ధిపై శ్రద్ధ చూపుతున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని
### - రామచంద్రాపురం మండలానికి 4 నూతన ట్రాక్టర్లు ను మంజూరు చేసిన ప్రభుత్వం

**రామచంద్రాపురం మేజర్‌న్యూస్ :** గత వైసిపి పాలనలో అభివృద్ధి ఎరుగని పంచాయతీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తుందని అన్నారు. దీనితో సర్పంచులు ప్రభుత్వానికి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తాసిల్దార్ వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరా, డిప్యూటీ తాసిల్దార్ అన్వర్ భాష,రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, సునీల్ యాదవ్, గిరిధర్ రెడ్డి, ఢిల్లీ నాథ్ రెడ్డి, జేడీ జగన్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి, సిద్దయ్య యాదవ్, సోము రాయల్, విజయ్ కుమార్ రెడ్డి, దేవరజులు రాయల్, మహేష్ రాయల్, ధనంజయులు రెడ్డి, ముద్దు కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## వేడుకగా శ్రీసాయిబాబ మందిరం వార్షిక వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కొంకా వీధిలోని శ్రీసాయిబాబా మందిరం 23వ వార్షిక వేడుకలు మంగళవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో సాయినాథునికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించి హారతి సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కాగా రాత్రి 7 గంటలకు పురవీధులలో మంగళవాయిద్యాల, కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శ్రీసాయిబాబా చిత్రపటం ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీద్వారకామాయి శ్రీషిరిడీ సాయిబాబా సేవా సమాజ్ ప్రతినిధులు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం, దుర్గం శ్రీనివాస్, మర్ధం శివ, సి.రమేష్, పి.విజయలక్ష్మి, శ్రీను, హరిబాబు, ప్రభాకర్, బాలకృష్ణ, కళావతి, రాణి, సభ్యులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో భారీగా భూ దందాలు

### – రెవెన్యూ, పోలీసుల తీరు మారాలి
### – ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో తొట్టంబేడు మండలం వేదికగా భారీ ఎత్తున భూదందాలు జరిగాయని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. అన్యాక్రాంతమైన ప్రతి సెంటు భూమిని తిరిగి చేజిక్కించుకుని బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భూ వివాదాలు పరిష్కారం, కేసుల నమోదులో రెవెన్యూ అధికారులు, పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. తొట్టంబేడు మండలంలోని బోనుపల్లిలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హాజరయ్యారు.



ఆయన ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుపై ప్రభుత్వం జవాబుదారీతనంతో వ్యవహరిస్తుందని. నిర్దిష్ట సమయంలో సమస్యను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. అలా కానిపక్షంలో సమస్య పరిష్కరించకపోవడానికి గల కారణాలను వెల్లడిస్తారని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా అక్రమ కట్టడాలను కూల్చేసినట్లు చెప్పారు. అయితే కొందరు వైసీపీ నేతలు కోర్టు మెట్లెక్కిన కారణంగా కొన్ని అక్రమ కట్టడాలు కూల్చివేతలో కాస్త ఆలస్యం జరిగిందన్నారు. కానీ నేనేదో వాళ్లతో బేరసారాలు జరిపినట్లుగా కొందరు వదంతులు పుట్టిస్తున్నారంటూ కొట్టి పారేశారు. కోర్టు తీర్పు వెల్లడైన మరుక్షణమే అక్రమ కట్టడాల కూల్చివేత తథ్యమని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైసీపీ కార్యకర్తల భూ బాధితులు ఎవరైనా ఉంటే రెవెన్యూ సదస్సుల వేదికగానే వారిపై కేసులు నమోదు చేయొచ్చని సూచించారు. రెవెన్యూ అధికారులు మామూళ్లు అడిగినా... పోలీసు అధికారులు బాధితులను పట్టించుకోకుండా గత ప్రభుత్వంలో లాగా వ్యవహరించినా సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. ఈ సదస్సులో శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, తహసీల్దారు మధుసూదన్ రావు, టీడీపీ నేతలు గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు, జయచంద్ర నాయుడు, ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ దావులూరు రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి

10సీటీఆర్48



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలంటూ తొట్టంబేడు మండలం పొయ్య సంఘమిత్ర మహాలక్ష్మి, లింగమ నాయుడుపల్లి సంఘమిత్ర భూలక్ష్మి. తాటిపర్తి సంఘమిత్ర రేవతి. కొణతనేరి సంఘమిత్ర సరస్వతి. కాసరం సంఘమిత్ర మాధవిలు మంగళవారం వెలుగు ఏపీఎం ఇందిరా గాంధీకి వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజకీయ ఒత్తిళ్ళ కారణంగా తమను విధుల నుంచి పక్కన పెట్టారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జల నుంచి టీడీపీ సభ్యత్వం తీసుకున్న విజయకుమార్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణ అధ్యక్షుడు జి విజయ్‌కుమార్ శ్రీకాళహస్తి నియోజక వర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతులు మీదుగా తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు 100 రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లయితే అనేక ప్రయోజనాలు ఉంటాయని. ఐదు లక్షలు రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందని తద్వారా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా సహాయ పడుతుందని. శ్రీకాళహస్తి పట్టణంలో జోరుగా సభ్యత్వ నమోదు జరుగుతున్నదని కావున ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు.

## స్విగ్గీ తిరుపతిలో బోల్ట్ సేవలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అగ్రగామి ఆన్ డిమాండ్ కన్వీనియెన్స్ ప్లాట్‌ఫారమ్ స్విగ్గీ లిమిటెడ్ తిరుపతి నగరంలో పది నిమిషాలలో ఫుడ్ డెలివరీ సర్వీస్ బోల్ట్ సేవలను మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా స్విగ్గి ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో మాట్లాడుతూ బోల్ట్ ప్రసిద్ధ రెస్టారెంట్‌లు, క్యూ ఎస్ఆర్ ల నుండి కేవలం 10 నిమిషాల్లో తాజాగా తయారయ్యే ఆహారాన్ని డెలివరీని చేస్తుందన్నారు. స్విగ్గీ దేశవ్యాప్తంగా 400 నగరాలకు బోల్ట్‌ను విస్తరించిందని, 40,000 కంటే ఎక్కువ పాల్గొనే రెస్టారెంట్‌ల నుండి 10 లక్షలకు పైగా వస్తువులను డెలివరీ చేస్తోందన్నారు. తిరుపతిలోని కస్టమర్లు నగరంలోని 120 రెస్టారెంట్లలోని 13 వంటకాల నుండి 3.5 వేల వంటకాల నుండి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సేవలను నగర ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న కూటమి నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెవెన్యూ సదస్సు పట్టణ పరిధిలోని మిట్ట చింతవారిపల్లి పంచాయతీలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కూటమి నాయకులు టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి జనసేన మండలాధ్యక్షుడు విరుపాక్షిపాల్గొన్నారు వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనేక భూ అక్రమాలు జరిగాయని గతంలో ఆఫీస్ చుట్టూ తిరిగిన పట్టించుకునేవారు కాదని ప్రస్తుతం కూటం ఏర్పడిన తర్వాత గ్రామాల్లోకి అధికారులు వచ్చి అడిగిమరీ వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు అదేవిధంగా గ్రామంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి న్యాయపరంగా వారి సమస్యలను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాము, టిడిపి నాయకులు కోలాట వెంకటరమణ, నరసింహులు, సుధాకర్, పులి వెంకటరమణ, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ జనసేన నాయకులు చైతన్య రాయల్, బాలాజీ నాయక్, హరినాయక్, బొట్టు శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు న్యాయం చేయడంలో పక్షపాతం చూపకండి

**– డీస్పీ చెంచు బాబు**

**దొరవారిసత్రం మేజర్‌న్యూస్ :** పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్న మనం పేదల ఫిర్యాదుల పరిష్కారంలో పక్షపాతం చూపకుండా వారికి న్యాయం చేసి పంపాలని నాయుడుపేట పోలీస్ డివిజన్ డిఎస్పి చెంచుబాబు సూచించారు. ప్రతి ఏడాది స్టేషన్ తనిఖీల్లో భాగంగా ఆయన మంగళవారం దొరవారిసత్రం పోలీస్‌హౌస్‌ను తనిఖీ నిర్వహించారు. స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ ఏడాది ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు,పరిష్కరించిన వాటి వివరాల గురించి తెలుసుకున్నారు. గ్రామాల్లోశాంతి భద్రతల పరిరక్షణతో పాటు,జాతీయ రహదారిపై మారకద్రవ్యాల రవాణాపై దృష్టి పెట్టి కట్టడి చేయాలని సూచించారు. యువత మత్తు కలిగించే గంజాయి వంటి వాటికి బానిసలు కాకుండాఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ప్రజల దురుసుగా ప్రవర్తించకుండా, మహిళలు,మైనర్ బాలికల కేసుల్లో సత్వర పరిష్కారాలకుచర్యలు. చేపట్టాలన్నారు. పరిసరాలను కూడా పరిశీలించారు. సిబ్బందికి విధి నిర్వహణలో పాటించాల్సిన అంశాలపై కూడా సిబ్బందికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు,ఎస్ ఐ. అజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.







## భూ సమస్యలను ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించండి

**– రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**



**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** గుడిపాలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గురజాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రజలు, రైతుల భూ సమస్యలను రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని ఎమ్మెల్యే చెప్పారు. మంగళవారం గుడిపాల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు తన భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే.. ఈ సదస్సులో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమగ్ర సర్వే, చర్చలు ద్వారా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకొని గ్రామాల్లో సామరస్యంగా మెలగాలని కోరారు. ఇళ్ల వద్ద, పొలాల వద్ద ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకొని.. తమ భూములకు తగిన రక్షణ కల్పించుకోవాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి అర్జీలుల స్వీకరించారు. కార్యక్రమంలో తహశీల్దారు చంద్రశేఖర్ రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, మండల ఉపాధ్యక్షులు అనిల్ కుమార్ చౌదరి, మాజీ జెడ్పిటిసి సుమతి, బాలాజీ నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సాంబశివ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజేష్ మొదలైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన, బిజెపి, పాల్గొన్నారు. ఇతర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 13 నుంచి ఘంటసాల పాటల విభావరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అమర గాయకుడు ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకొని టిటిడి సహకారంతో తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15 వరకు మూడు రోజులు పాటు మహతి కళాక్షేత్రంలో ఘంటసాల మనసు పరిమళించనే పాటల విభావరి నిర్వహిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమధుర ఘంటసాల కంఠం నుంచి జాలువారిన అద్భుతమైన పాటలు పద్యాలు ప్రముఖ గాయ




కులచే ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి పాటల విభావరి ఉంటుందన్నారు. పాటే ప్రాణంగా తుది శ్వాస వరకు పాటలు ఆలపించడంతోపాటు అద్భుతమైన భగవద్గీతను అందించి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మహానుభావుడు ఘంటసాలని కొనియాడారు. ఆ మహనీయుని మాటలను మరోసారి నేటితనానికి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు సుమనాస్, ప్రదీప్, చంద్ర తేజ, ప్రజ్వలతో, సాయి శశాంకు, రాజు పాల్గొని ఘంటసాల పాటలను ఆలపిస్తారని తెలియజేశారు. మూడు రోజులు పాటు జరిగే ఘంటసాల పాటలు విభావరికి ఘంటసాల అభిమానులు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తిరుపతి ఫిలిం సొసైటీ అధ్యక్షుడు వైఎస్ బాబు, కోశాధికారి య. ప్రసాదరావు, ఉపాధ్యక్షులు ఎస్ సుబ్రహ్మణ్యం, బుజ్జి బాబు నాయుడు, బండి మధుసూదన్ రెడ్డి, గుల్జార్, అనసూయమ్మ, భాస్కర్, శాంతా వాణి పాల్గొన్నారు.

## తల్లి బిడ్డలు క్షేమమే రోగ్య శాఖ ముఖ్య లక్ష్యం



**బుచ్చినాయుడుకండ్రిగ, మేజర్ న్యూస్:** తల్లి బిడ్డ క్షేమమే ఆరోగ్యశాఖ లక్ష్యమని వైద్యాధికారులు దివాకర్, విద్యాసాగర్ లు తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడు కండిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండలంలోని గర్భవతులందరికి వైద్యాధికారి డాక్టర్ దివాకర్, డాక్టర్ విద్యాసాగర్, ఆరోగ్య అధికారి డివెన్ వెంకటేశ్వర్లు పరీక్షలు నిర్వహించారు. గర్భిణీ లు తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతి గర్భవతి నెల తప్పినవెంటనే ఏఎన్ఎం ద్వారా వారి పేరును నమోదు చేసుకునిఎంసీపీ కార్డుపొందాలన్నారు. మొదటి కాన్పు వారు విధిగా తమ బ్యాంకు పాస్ బుక్కు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ ఆధారాలు ఇచ్చి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం ద్వారా రూ.5000లు పొందవచ్చన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు చేసుకున్నట్లయితే జననీ సురక్ష యోజన అనే పథకం కింద రూ.1000 వారిఅకౌంట్లో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఎం ఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే సదస్సులు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రతి పంచాయతీలో రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు. మండలంలోని పుల్లూరు పంచాయతీలో తహసీల్దార్ ఎస్.ద్వారకానాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పుల్లూరు నందు రెవిన్యూ సదస్సు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్లెల్లో ప్రతి ఒక్క రైతుకు రెవిన్యూ పట్ల ఎలాంటి సమస్య లేకుండా నిర్మూలన చేయడం కోసం రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం సంతోషదాయఖ మన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి, గ్రామ రెవిన్యూ అధికారులు కళ్యాణి, మోబీనా, స్థానిక నాయకులు,పుల్లూరు గురువారెడ్డి,మారాబత్తిన గురవయ్య,మేకపిల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు



**కార్వేటినగరం మేజర్ న్యూస్:** మండలంలోని గోపిశెట్టిపల్లి దళితవా డకు చెందిన ఓ యువకుడు మైనర్ బాలికను తమిళ నాడు రాష్ట్రం తిరువల్లూరు జిల్లా పల్లిపట్టు లో సినిమాకు తీసుకెళ్తాను అంటూ మాయమాటలు చెప్పి యువతిని మార్గమధ్యంలో కత్తిరి పల్లి పొలాల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి పారిపోవడంతో యువతి తేరుకొని ఊళ్లోకి వెళ్లి కుటుంబ సభ్యులతో జరిగిన సంఘటనను చెప్పడంతో యువతి తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు, యువతిని ఆరోగ్య పరిక్షుల నిమిత్తం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు సీఐ హనుమంతప్ప, ఎస్సై రాజకుమార్ తెలిపారు. నిందితుని అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

## గంగమ్మకి భువన్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆకుతోట వీధి పంట వీధిలో నడివీధి గంగమ్మ జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు భువన్ కుమార్ రెడ్డి హాజరై గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో అంబరులు పోసి నడివీధి గంగమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే రాత్రికి అమ్మవారికి కుంభం ఏర్పాటు చేశారు. నడివీధి గంగమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం స్థానికృతతో కలిసి భక్తులకు అంబళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు వెంకట, రమేష్ రెడ్డి, లచ్చి, నెల్లూరు బాబు ,యతి, సురేష్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, వి ఆర్ సురేష్, కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన



**కేవిబి పురం, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రగతి ట్రస్ట్/ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మండలంలో ఎంఎ రాజుల కండ్రిగ ఎస్ ఎల్ పురం ఎస్టీ కాట్రపల్లి గ్రామాలలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకత, పరిశుభ్రత ఆరోగ్యం, గ్రామంలో డ్రాపోర్ట్స్ లేకుండా చూడం, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం బాల్య వివాహాలు నిర్మూలన మొదలైన విషయాలపై కోఆర్డినేటర్స్ దేవేంద్ర, వేణుగోపాల్, చెంచురామి రెడీ, గంగయ్య ఈశ్వరయ్య తదితరులు అవగాహన కల్పించారు.

## పడిపోయిన వరి పంటను పరిశీలించిన తహశీల్దార్

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలం లోని చారాల గ్రామపంచాయతీ నందు రెవెన్యూ సదస్సుకు



విచ్చేసిన తహశీల్దార్ సచివాలయం వెనక ప్రాంతం లో తుఫాను కారణంగా వరిమళ్ళు పూర్తి గా పడిపోయిన వాటిని రైతులు కోతకోస్తుండగా చూసి చలించి పోయాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి వైపరిత్యాల వలన పంటలు ఈ విధముగా నష్టం చేకూర్చుతుంటాయని, కావున ప్రతి రైతు విధిగా తమపంటలకు వ్యవసాయ శాఖలో నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. అలాగే సదరు పంటకు పంటనష్టం నమోదుచేశారా లేదా అని గ్రామ రెవిన్యూ అధికారి రమణ ని అడిగితెలుసుకున్నారు. ఈయన వెంట వి.ఆర్.ఓ రమణ,పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి ,రైతు రవికుమార్ ఉన్నారు.

## కోటలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం

**కోట, మేజర్‌న్యూస్ :** పట్టణంలో మంగళవారం ఉదయం తాసిల్దార్ ఆధ్వర్యంలో కోట పంచాయితీ కార్యాలయం ముందర రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కోట తాసిల్దార్ జై జై రావు, డిప్యూటీ తాసిల్దార్



షేక్ అజ్మతుల్లా ఖాన్ , ఆర్ఐ మధులత , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ , శంషుద్దీన్, కోట మండలం తెలుగుదేశం పార్టీ ఉప అధ్యక్షులు మర్రి అనిల్ కోట వీఆర్వో 1 కమల, వీఆర్వో 2 కె.వి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోట తాసిల్దార్ మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నో సంవత్సరాల నుంచి తిరుగుతున్న రైతులకి భూమి సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ సదస్సులు కార్యక్రమంలో వాటిపై పరిష్కరించొచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట పట్టణంలో ఉన్న రైతులు ఎన్ని అర్జీలు ఇచ్చారంటే పది అర్జీలు ఇచ్చినట్టుగా డిప్యూటీ తాసిల్దార్ షేక్ అజ్మతుల్లా ఖాన్ తెలియజేశారు.



## వ్యక్తిపై దాడి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని నక్కబండ గ్రామంలో ఒక వ్యక్తి పై దాడి సంఘటన మంగళవారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే నక్క బండకు చెందిన రాజునాయక్ కుమారుడు వినోద్ నాయక్(25) పై కొంతమంది దుండగులు దాడి చేయడంతో వినోద్ నాయక్ గాయాల పాలయ్యాడు చుట్టుపక్కల వారు గమనించి పుంగునూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నిద్రమాత్రలు మింగి మహిళ ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నిద్ర మాత్రలు మింగి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మంగళవారం పట్టణ పరిధిలోని కొత్త ఇండ్లు లోచోటుచేసుకుంది విరాల్లోకెళ్తే రుణ దాతల ఒత్తిడి తట్టుకోలేక మనస్తాపం చెంది అస్లాం భార్య సబీనా(35) ఆత్మహత్యానికి ప్రయత్నించింది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ తరలించారు ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : ఆర్డీఓ భవాని

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పలమనేరు ఆర్డీవో భవాని అన్నారు. డిసెంబర్ 6 నుంచి 8 జనవరి 2025వరకూ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం కోగిలేరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్డీఓ భవాని



పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ తగాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీల పరిష్కారాన్ని కూడా రోజువారీగా పరిశీలన చేయాలని సూచనలు జారీ చేసి,పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితులకు తెలుగులోనే రసీదు ఇవ్వాలని ఆమె చెప్పారు. రైతుల నుంచి 107 అర్జీలు వచ్చాయని,అందులో రైతులు సాగు చేసుకుంటున్న భూ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయలేదని,అలాగే ముటేషన్లు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు వంటి సమస్యలను, రైతులు రెవెన్యూ సదస్సులో అర్జీల రూపంలో తెలియజేశారని వీటన్నిటిని పరిష్కరిస్తామని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్నకుమార్, సర్పంచ్ రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మురళి,మాజీ వీఆర్వో చెంగారెడ్డి,నాయకులు శివన్న రైతులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలకు

# వంద రోజులు పని కల్పించాలి : డ్వామ పిడి...

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు వంద రోజులు పని కల్పించాలని డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం నందు 23-24 సంవత్సరానికి సంబంధించిన 18 వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీలో తిరుపతి రూరల్ మండలంలో 1358 పనులకు గాను 8 కోట్ల 70 లక్షల పైగా నిధులు ఖర్చు చేశారన్నారు. అలాగే నిధులు దుర్వినియోగం చేసిన కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా 11 వేల రూపాయలు పైగా రికవరికి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గొల్లపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ను సక్రమంగా విధులు నిర్వహించడం లేదని సస్పెండ్ చేయడం జరిగింది. ఈ



సామాజిక తనిఖీలో మండల అభివృద్ధి అధికారి రామచంద్ర, విజిలెన్స్ అధికారి శివయ్య, ఏపీవో మమత రాణి, ఎంపీపీ, జడ్పిటిసి, ఎస్ఆర్పిలు, డిఆర్పిలు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు బుల్లెట్ జయ శ్యామ్ పై ల్యాండ్ గాబ్లింగ్ కేసు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాజీవ్ నగర్‌లో వైయస్సార్ పార్టీ నాయకులు పిచ్చలవిడిగా రోడ్డు పోరంబోకు. కాలవ పోరంబోకు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి విక్రయించిన వైసిపి నాయకుడు బుల్లెట్ జయశ్యామ్ రాయలుపై తొట్టంబేడు పోలీస్ స్టేషన్ లో ల్యాండ్ క్యాబ్లింగ్ కేసు నమోదు చేశారు. పట్టణంలోని రాజీవ్ నగర్ పిచ్చాటూర్ రోడ్డు పడమర భాగంలో రోడ్డు పోరంబోకు భూములను ఆక్రమించి ఇతర ప్రాంతాలు వారికి లక్షల రూపాయలకు విక్రయించారు. రెవెన్యూ అధికారులకు సంబంధం లేకుండా ఇంటి స్థలాలుకు దొంగ పట్టాలు సృష్టించి విక్రయించారు. ఆ భూములకు దొంగ ఇంటి పట్టాలు ఇచ్చారు. లబ్ధిదారులు లక్షలు రూపాయలు వ్యయంతో రోడ్డు పోరంబోకులో ఇల్లులు నిర్మించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రెవెన్యూ సిబ్బందితో ఎంక్వైరీ నిర్వహించి రోడ్డు పోరంబోకులో నిర్మించిన అక్రమ కట్టడాలు. ఇల్లులు నిర్మాణాలను కూల్చివేయడం జరిగింది. సత్యవేడు నియోజకవర్గం కె.వి.పురం మండలం ఎంఎ రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన డి కేశవులు తొట్టంబేడు పోలీస్ స్టేషన్‌లో ఇచ్చారు. ఫిర్యాదులో బుల్లెట్ జయశ్యామ్, వాళ్ళ అమ్మ, వాళ్ళ అక్క,




నన్ను మోసం చేసి నాకు దొంగ పట్టాలు ఇచ్చి నన్ను మోసం చేశారు. వారిపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు విచారణ చేసి దొంగ పట్టాలు అని నిర్ధారణ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వైకాపా నాయకులు కొంతమంది వేలాది దొంగ పట్టాలు సృష్టించి ఇతర ప్రాంతాలు వారికి లక్షల రూపాయలుకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దొంగ పట్టాలు సమీకరించి ప్రజలను మోసం చేసిన వైయస్సార్ పార్టీ నాయకులపై నాన్ బెయిల్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

### 25 సంవత్సరాల నుంచి అన్నదమ్ముల భూమి సమస్యకు

## రెవెన్యూ సదస్సులో పరిష్కారం

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు కెవిబి పుర మండలం సిద్దం నాయుడు



గ్రామ పంచాయతీలో పండుగ వాతావరణంలో నిర్వహించారు గత 25 సంవత్సరాల నుంచి అన్నదమ్ములు మురగయ్య నాగురయ్య అమావాస్యల భూమి సమస్య ఈ రెవెన్యూ సదస్సులో పరిష్కారం అవడం విశేషం ఈ కార్యక్రమంలో కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు మాట్లాడుతూ తిరుపతి పార్లమెంట్ రైతు అధ్యక్షులు కనపర్తి గోపీనాథ్ రెడ్డి జనసేన అధ్యక్షులు థామస్ పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి అవసరం సురేష్ రెడ్డి మాజీ యంపిపి సుబ్రమణ్యం మాజీ సర్పంచ్ లు వెంకటేష్ గొవిందరాజులు బూతు ఇంచార్జ్ వెంకటేష్ సీనియర్ నాయకులు ఢిల్లీ నాయుడు పురుషోత్తం దోరవేలు మండలం రెవెన్యూ అధికారులు గ్రామ పంచాయతీ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు. అవసరం సురేష్ రెడ్డి తిరుపతి పార్లమెంటు యువత అధికార ప్రతినిధి కెవిబి పుర మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చేతికి అందేలా ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ తీగలు



**పూతలపట్టు మేజర్ న్యూస్:** పూతలపట్టు మండలం కమ్మగుట్టపల్లి పంచాయతీ, పూతలపట్టు నుండి ఐరాల వెళ్లే రోడ్డు మార్గంలో రోడ్డు పక్కనే ట్రాన్స్ఫార్మర్ నల్లగట్లపల్లి లో ఉంది ఆ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు విద్యుత్ తీగలు చేతికి అందేలా ఉన్నాయి ట్రాన్స్ఫార్మర్ దగ్గర పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగాయి మనుషులు పశువులు ట్రాన్స్ఫార్మర్ పక్కనే తిరుగుతుంటారు దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి దీనిని వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ దగ్గర పిచ్చి మొక్కలను తొలగించి ట్రాన్స్ఫార్మర్ ని ఎత్తున నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నకిలీ పట్టాలతో రైతులు బలి...




**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో గత రెండు రోజులుగా రెవెన్యూ శాఖలో నకిలీ పట్టాల జారీపై తీవ్ర దుమారం రేపుతున్న తరుణంలో మండల పోలీస్ అధికారులు వీటిపై ముమ్మర దర్యాప్తును చేపట్టి ఈ నకిలీ పట్టాలను చేస్తున్నటువంటి వారిని గుర్తించి అరెస్టు చేసి వారి వద్ద నుండి సమాచారాన్ని రాబడుతున్నారు. ఈ సందర్భంగా మండల రక్షణ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు నకిలీ డి- పట్టాలను కొంతమంది రైతులకు ఇచ్చి వారిని మోసగించి వారి ద్వారా డబ్బులు తీసుకుంటున్నారని మండల తాసిల్దారు గుర్తించి నాలుగు నకిలీ డి పట్టాల విషయం గురించి ఈనెల ఏడవ తేదీ నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేయడమైనదని. ఈ దర్యాప్తులో భాగంగా ఎం. జగదీష్ (30) కోటచెంబగిరి గ్రామానికి చెందిన అతడు ఈ నకిలీ డి-ఫారం ను రైతులకు ఇచ్చి మోసగిస్తున్నాడని దర్యాప్తులో తేలయడమైనదని తెలిపారు. ఎం జగదీష్ ను పూర్తి సమాచారం కొరకు విచారించగా స్థానిక పిఈఎస్ ఎదురుగా ఉన్న జిరాక్స్ సెంటర్లో నకిలీ డి ఫారం ను జిరాక్స్ చేసి వాటిపై దొంగ సంతకాలను ముద్రించి రైతులకు అందించి మోసగించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఇతను గతంలో గుడిపల్లి మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ రెవెన్యూ విషయాలపై అవగాహన ఉండడంతో జగదీష్ ఈ పనులు చేసినట్లు విచారణలో తేలినట్లు తెలిపారు. ఇతని ద్వారా నకిలీ పట్టాలు పొందిన కొంతమంది రైతులు అవి నిజమైన పట్టాలని నమ్మి అవి నకిలీ పట్టాలని తేలడంతో కోర్టులో కేసులు వేశారని, ఇతని ద్వారా నకిలీ పట్టాలు పొందిన రైతులు ఎవరు కూడా వారి పేరుతో ఆన్లైన్లో వారి సర్వే నెంబర్లను పొందుపరచుకోలేక పోయారని, ఈ కేసు ఇంకా దర్యాప్తు చేయాల్సి ఉందని ఆయన తెలుపుతూ ఇంకా మండలంలో రైతులు ఎవరైనా ఇతని ద్వారా మోసపోయి ఉంటే వెంటనే మండల తాసిల్దారును లేకపోతే తమను సంప్రదించి నిర్ధారించుకోవాల్సిందిగా తెలిపారు. కచ్చితంగా అసైన్మెంట్ కమిటీ అప్రూవల్ పొందిన తర్వాతే ఎవరికైనా డీ -ఫారం పట్టాలు పొందవలసి ఉంటుందని. ఈ అసైన్మెంట్ కమిటీలో మండల తాసిల్దార్, ఎమ్మెల్యే, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, మినిస్టర్ సభ్యులుగా ఉంటారని కాబట్టి వీటన్నిటిని రైతులు దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా మోసపోవద్దని ఆయన తెలిపారు.

# ఆర్‌సిహెచ్‌ఎస్ పోర్టల్‌లో తల్లి, పిల్లల రిజిస్ట్రేషన్ తక్కువగా ఉండడానికి కారణాలేమిటి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆర్‌సిహెచ్‌ఎస్ పోర్టల్ నందు తల్లి, పిల్లల రిజిస్ట్రేషన్ తక్కువగా ఉండడానికి కారణాలు ఏమిటి అంటూ వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ ఆఫీసర్లపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన పలు అంశాలపై డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ప్రభావతి దేవి డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి సంబంధిత అధికారులతో కలిసి మెడికల్ ఆఫీసర్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌సిహెచ్‌ఎస్ పోర్టల్ నందు తల్లి, పిల్లల రిజిస్ట్రేషన్ తక్కువగా ఉండడానికి కారణాలు ఏమిటి అంటూ మెడికల్ ఆఫీసర్లను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఏఎన్‌ఎం ఆశాల ద్వారా ఈ డేటాను వెంటనే అప్లోడ్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు జరిగేలా క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్‌ఎంలు ఆశ మెడికల్ ఆఫీసర్లు కృషి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగే వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని సకాలంలో వారి ఖాతాలకు జమ అయ్యేలా వారి బ్యాంకులో ఖాతాలకు జమయ్యేందుకు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. కాన్పులు తక్కువగా చేస్తున్న పిహెచ్‌సిలలోని మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.ముఖ్యం గా గర్భవతులను త్వరితగతిన రిజిస్టర్ చేసి వారికి ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలను ఎప్పటికప్పుడు ఇవ్వటం,అన్ని కాన్పులు ప్రభుత్వ హాస్పిటల్ నందే జరిగేటట్లు చూడటం, కాన్పు తర్వాత బాలింతలకు సకాలంలో సేవలు తప్పక అందేలా చర్యలు చేపట్టాలన్నారు. చంటి బిడ్డలకు ఇవ్వవలసిన వ్యాధి నిరోధక టీకాలు ప్రకారం నూరు శాతం వ్యాక్సినేషన్ చేయాలని, అలాగే హైరిస్కు గర్భవతులను గుర్తించి, రక్తహీనత లేకుండా అన్ని రకాల సేవలు అందివ్వాలన్నారు. మొదటి కాన్పుకు, ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన వారికి ప్రధానమంత్రి మాతృత్వ వందనయోజన 6000 రూపాయలు ఇప్పించడం, ఐరన్ మాత్రలు గర్భిణీ స్త్రీ ప్రతి నెలా ఇస్తూ ఎప్పటి కప్పుడు రక్తపరీక్ష చేస్తూ రక్తహీనత లేకుండాచేయాలన్నారు. అత్యవసర పరిస్థితులలో గర్భిణీ స్త్రీకి అవసరమైన అదనపు నిధులను ఖర్చు చేయవచ్చని ఆదేశించారు.

# ఏడు గంగమ్మలకు సారె సమర్పణ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన ఏడు గంగమ్మలు ఆలయం నందు జాతర సందర్భంగా మంగళవారం సాయంత్రం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు, కోలా ఆనంద్ సంయుక్తంగా ఏడు గంగమ్మలు జాతరకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నుంచి సారెను సమర్పించారు. శ్రీకాళహస్తి పట్టణంలో భక్తులు సారి సమర్పణలో పాల్గొని కనువిందు చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, ఏఈఓ లోకేష్‌రెడ్డి, దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, సంబంధం గురుకుల్, సూపర్డెంట్ అండ్ సిఎస్ ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, అధికారులు సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మానవ హక్కుల పరిరక్షణ ఆవశ్యకత ఉంది : వీసీ ఆచార్య అప్పారావు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛ, మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన స్వేచ్ఛలను కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వర్సిటీ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ మానవ హక్కులు, సామాజిక అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో 76వ ప్రపంచ మానహక్కుల దినోత్సవ వేడుకలను మంగళవారం సెనెట్ హాలులో ఆచార్య అప్పారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి పుట్టుకతో సంక్రమించిన హక్కులను, రాజ్యాంగపరంగా లభించిన హక్కులను హరించే అధికారం ఎవరికి లేదన్నారు. సమ సమాజ స్థాపన కొరకు మానవ హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ప్రతి ఒక్కరి హక్కులను గుర్తించి, గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్వియు ఆర్ట్స్ కళాశాల డీన్ ఆచార్య బివి మురళీధర్ మాట్లాడుతూ




రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం మానవ హక్కుల ఉల్లంఘన తదితర పరిణామాలను విశ్లేషించి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ మానవ హక్కుల నియమ నిబంధనలను 1948డిసెంబర్ 10వ తేదీన ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ఈ తారీఖున పురస్కరించుకొని ప్రపంచ మానవ హక్కులను జరుపుకుంటున్నామన్నారు. వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్, విభాగాధిపతి ఆచార్య సుధారాణి మాట్లాడుతూ 76వ ప్రపంచ మానవ హక్కులు జరుపుకుంటున్న తరుణంలో కూడా మానవుడు విద్యావంతుడయ్యే కొద్దీ మానవ హక్కుల ఉల్లంఘన తగ్గాల్సిందిపోయి, పెరుగుతుందనీ ఇది సమసమాజ స్థాపనకు మంచిది కాదన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలపై, మహిళలపై హింస వివక్షత వంటివి జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు వ్యాసరచన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వివేక్, రంజిత్ కుమార్, రవిబాబు, శ్రీధర్, కళాశాలల, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు :ఎమ్మెల్యే నాని



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రైతుల సమస్యల పరిష్కారానికి "మీ భూమి-మీ హక్కు" రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి వల్లివేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నాని రైతుల నుద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు, ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందని గుర్తు చేశారు. 'మీ భూమి-మీ హక్కు' నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్ - 2024ను ప్రవేశపెట్టామని,దీనికి కొనసాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతులకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని,ప్రతీ కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా,ఒక ఆస్తి,ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. ముఖ్యంగా రెవిన్యూ సదస్సు తూతూ మంత్రంగా చెయడం లేదు.ఇప్పుడు ఇచ్చిన వినతులు 3 నెలల్లో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం. మండల స్థాయిలో రెవిన్యూ సదస్సు వినతులు పరిష్కారం కాకపోతే ఆర్డీవో, జిల్లా సబ్ కలెక్టర్, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ తలపెట్టారని, దానికి అనుగుణంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదని, ప్రభుత్వమే( అధికారులు) ప్రజల వద్దకు వచ్చి సమస్య పరిష్కరించాలనేది రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని చెప్పారు. రైతు యొక్క సమస్యలు, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్,చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై



వినతులు తీసుకుని పరిష్కారం చూపుతారన్నారు. గత ప్రభుత్వం హయాంలో భూ సర్వే పేరుతో రాళ్ళు నాట డానికి సుమారు 500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే నాయకులు, గ్రామస్తులను, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. వల్లివేడు గ్రామ ంలోని సమస్యలు మినరల్ వాటర్ ప్లాంట్, ఎస్సీ కాలనీకి శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి, చంద్రగిరివారిపల్లి ఎస్టీ కాలనీ ప్రజలకు ఇంటి పట్టాలు మంజూరు, ముఖ్యంగా పాకాల మండలంలోని వల్లేవేడు పంచాయతీ సమీప గ్రామాలలో ఏనుగులు పంట పొలాలను ధ్వంసం ఏనుగుల నుండి పంటలను రక్షించాలని సమీప గ్రామాలైన చంద్రగిరివారిపల్లి, వల్లివేడు,ఇపాలగుట్టవారి పల్లి, వరదప్పనాయుడుపేట గ్రామప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు కలెక్టర్,ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు తెలిపిన ఎమ్మెల్యే. వల్లివేడు పంచాయతీలో సత్వరమే పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన గ్రామ ప్రజలు వద్దనుండి విన్నతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## కోర్ట్ సముదాయంలో గూడూరు ఏడవ మానవ హక్కుల దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్ న్యూస్:** అదనపు జిల్లా జడ్జి కోర్టు కాంప్లెక్స్ లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏడవ షమ్మీ అదనపు జిల్లా జడ్జ్ పర్విన్ సుల్తానా బేగం పాల్గొన్నారు. భారత



రాజ్యాంగంలో దేశ పౌరులందరికీ సమాన హక్కులు, బాధ్యతలు కూడా కల్పించబడినవని చెప్పారు. లోకాదాలత్, హ్యూమన్ రైట్స్, లీగల్ ఎయిడ్ కల్పించబడినవి. ఇంకా ఈనెల 14న నిర్వహించే లోక్ అదాలత్ పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బివి సులోచన రాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, పి లోకనాథం, అడిషనల్ జ్యూడిషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్, లక్ష్మీ నారాయణ, సీనియర్ ఏపీపీ, పి భాస్కరరావు బార్ ప్రెసిడెంట్, పార్వతయ్య, కోటేశ్వరరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు పై డ్రైనేజీ నీటిని తొలగించాలి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణంలోని నరసింగరావు పేట సచివాలయం వీధిలో డ్రైనేజీ సౌకర్యం లేకుండా మురుగు నీరు రోడ్డు పైకి వదలడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిజెపి గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పురపాలక సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం ఉదయం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరావు స్పందించిన కమీషనర్ యుద్ధ ప్రాతపదికన జేసిబి ని తీసుకొచ్చి స్వయంగా దగ్గరుండి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తో పాటు సచివాలయం శానిటరీ ఇన్స్పెక్టర్ మధు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లూరు సుబ్రహ్మణ్యంకు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఆదరణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టముక్కల ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా ప్రాముఖ్యతపై కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు సీనియర్ సూపర్డెంట్ పీవీపీ అంజనీ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



నిర్వహించిన కవి సమ్మేళనంలో తెలుగు వైభవాన్ని గురించి తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి తెలుగు శతాధిక కవి తిరుపతికి చెందిన గుండ్లూరు సుబ్రహ్మణ్యం మన పంచ కట్టు తలకు రుమాలు కట్టుట నడుము కట్టు ఈ కట్టులపై "తెలుగువాడు' అనే అంశాన్ని రచించి దానిని తన గాన రూపంలో ఆలపించారు. ఈ సందర్భంగా రంగి శెట్టి రమేష్ నీ గొంతు గద్దర్ ను తలపిస్తుందని, మీరు ఆలపించిన పద్యాలు ఈ స్టేజికి సరిపోవని ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి రంగిశెట్టి రమేష్, ఎంజేపీ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ సి నారాయణ స్వామి, ధనాసి, ఉషారాణి, బృంద, వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో గుండోడు కణం రోడ్డు కోసం భూసర్వే

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:**



చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు గుండోడు కణం రోడ్డుకు మండల అధికారులు భూ సర్వే నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు రాగానే త్వరలోనే పనులు చేపడతామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం నెన్నూరు నుండి టీటీ కండ్రిక వరకు ఉన్న రాజుల కాలం నాటి రాజ బాట అభివృద్ధి కొరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు మంగళవారం మండల రెవెన్యూ సిబ్బంది భూ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణాధికారి కోరా హరి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పులివర్తి నాని ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ డిఇ, ఏ ఇల్లు వచ్చి ఈ రోడ్డుని పరిశీలించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు రోడ్డుకు కావలసిన భూమిని సర్వే చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ప్రభుత్వ అనుమతులు రాగానే రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రోడ్డు అభివృద్ధి చెందుకే అనేక గ్రామాల ప్రజలకు తిరుపతికి వెళ్లడానికి అనుకూలంగా ఉంటుందన్నారు.

## భూసార పరీక్షల ఆధారంగా పంటలు పండించుకోవచ్చు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** భూసార పరీక్షలు ఆధారంగా రైతులు పంటలు పండించుకోవచ్చని వ్యవసాయ శాఖ అధికారిని హేమలత అన్నారు. కార్వేటినగరం మండలం ఆ న్నూరు పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతులు పండించే



పంటలకు బీమా చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు పాల్గొన్నారు.

## సిఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**గుడిపాల, మేజర్ న్యూస్:** స్థానిక సీఎన్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటామన్నారు. మానవ హక్కులంటే మనిషి జీవితంలో స్వేచ్ఛ ,సమానత్వం ఉండాలనేదే మానవహక్కుల ఉద్దేశమన్నారు. కుల, మత వర్ణ, వర్గ బేధాలు లేకుండా అందరికీ మానవ హక్కులను మన రాజ్యాంగం ప్రసాదించిందన్నారు. వ్యక్తులందరూ స్వేచ్ఛగా జీవించడానికి మానవ హక్కులు తోడ్పడుతాయి అన్నారు. మానవత్వానికి అంతర్లీనంగా ఉంటుంది. గౌరవం ,సమానత్వాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడుతూ భూమి మీద జీవించే ప్రతి వ్యక్తికి పుట్టుకతోనే కొన్ని హక్కులు లభిస్తాయి అన్నారు ప్రపంచంలో పుట్టిన ప్రతి వ్యక్తికి పుట్టుకతోనే స్వేచ్ఛ సమానత్వం లభిస్తాయన్నారు పేద




,ధనికతేడాలు లేకుండా అందరికీ సమానమైన హక్కులు గౌరవం ఉంటాయి అన్నారు. ఇదే మానవ హక్కులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ అధ్యాపకులు రంజిత్ కుమార్, గాయత్రి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**గుడిపాల, మేజర్ న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ లెప్రసీ నోడల్ వెంకట ప్రసాద్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ల్యాబ్,మరియు ఓపి,రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగావెంకట ప్రసాద్ మాట్లాడుతూ మండల కేంద్రంలో లెప్రసీ కేసులను గుర్తించాలని సూచించారు.గుర్తించిన కేసులను తమ దృష్టికి తీసుకురావాలని వైద్య సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ఎవరికైనారెండు వారాలకు మించి, జ్వరము బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే మన దగ్గర్లో ఉన్న సిఎంసి హాస్పిటల్ లో ఉచితంగా గల్ల పరీక్ష మరియు ఎక్సరే,టెస్ట్ లను



చేపించుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సంధ్య,ఎల్. టీ వెంకటేష్, భాను, కారుణ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 31 ఫిర్యాదులు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల గ్రామ సచివాలయం వద్ద జరిగిన రెవిన్యూ సదస్సుకు ముఖ్య అతిథిగా తాహశిల్దార్ హనుమంతు హాజరైనారు. ఈ సందర్భంగా తాహశిల్దార్



మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రమా స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని,రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఉదాహరణకు సర్వే, అడంగల్, 1–బి రికార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని,ఆ రోజు మినహా మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించడం జరిగుతుందని తెలిపారు. అనంతరం గ్రామస్తులనుండి పిర్యాదులు స్వీకరించారు.మొత్తం 31 పిర్యాదులు అందాయని,అందులో రెండు స్మశాన వాటిక కు సంబందించినవని, ఒకటి దారిసమస్య మొత్తానికి మూడు పరిష్కారం చేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు విజయభాస్కర్ రెడ్డి,నారాయణ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, వి.ఆర్.ఓ లు, సర్వేయర్లు, సిబ్బంది,దేవాదాయ శాఖ,అటవీ శాఖ,రిజిస్ట్రేషన్ శాఖ, రెవిన్యూ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని పరిశుభ్రం చేసిన ఊరి ప్రజలు పట్టించుకోని పంచాయతీ అధికారులు

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ కరువై పట్టించుకోక పోవడం చేత పూతలపట్టు మండలం పి కొత్తకోట గ్రామ పంచాయతీ చవటపల్లి



హరిజనవాడ నుండి చవటపల్లికి వెళ్లే దారిలో బ్రిడ్జ్ లో వర్షం నీరు నిలిచి పారిశుధ్యం లోపించింది ఆ ఊరి గ్రామస్తులు అనేకసార్లు గ్రామపంచాయతీకి చెప్పిన పట్టించుకోలేదు ఆ పక్క ఊరికి వెళ్లడానికి దారిలో పెరిగిన పిచ్చి మొక్కల వలన పాములు తేళ్లు విషపురుగులు తిరుగుతున్నాయి దానివలన గ్రామస్తులు భయంతో లకు గురవుతున్నారు అందువలన గ్రామ పెద్ద బుజ్జి నాయుడు మరియు పాటూరు దిలీప్, రామకృష్ణ, నాంపల్లి దిలీప్, పురుషోత్తం స్వచ్ఛందంగా వచ్చి ఆ బ్రిడ్జ్ లో వచ్చే వర్షం నీరు కోసం పక్కన చిన్న కాలువ త్రవ్వి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం



**తడ, మేజర్ న్యూస్:** రెవెన్యూ సదస్సులో భూ సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తాసిల్దార్ శరత్ బాబు తెలిపారు మంగళవారం మండలంలోని గ్రద్ద గుంట గ్రామంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సదస్సులో పలు సమస్యలపై గ్రామస్తులు తాసిల్దార్‌కు 50 అర్జీలను అందజేశారు. వీటిలో 13 అర్జీలు సర్వేకు సంబంధించి నటివి కాగా మిగిలిన 37 అర్జీలు భూ సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. తాసిల్దార్ శరత్ బాబు మాట్లాడుతూ దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలు పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సును ఏర్పాటు చేసిందని ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. వచ్చిన అర్జీలను పై అధికారులకు తెలియపరిచి వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. చిన్నచిన్న భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు, రికార్డులు సక్రమంగా ఉంటే అక్కడికక్కడే ముటేషన్ కూడా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పరికరాల క్యాంప్‌నకు ప్రతి ఒక్క వికలాంగుడు

## యుడిఐడి కార్డు కలిగి ఉండాలి... వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు చిన్న గుర్రప్ప



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలో వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు చిన్నగుర్రప్ప విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 5మండలాల వికలాంగులకు విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగబోవు దివ్యాంగుల పరికరాల శిభిరానికి అర్హులైన ప్రతి ఒక్కరూ యుడిఐడి కార్డు కలిగి ఉండాలి.ఒకవేళ లేని పక్షంలో స్థానిక సచివాలయంలో కార్డు కొరకు అప్లై చేసినట్లయితే వారు అక్నాలెడ్జ్మెంట్ ఇస్తారు. దానిని తీసుకువచ్చి వికలాంగుల శిబిరాల్లో పరికరాలు తీసుకోవచ్చని తెలిపారు. యుడిఐడి కార్డుతో పాటు ఆధార్ కార్డు రేషన్ కార్డు కావాల్సిన దృవపత్రాలతో పాటు ఫోటోలు అందజేయాల్సి ఉంటుంది. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వికలాంగుడుసద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా



శ్రీకాళహస్తి ఎస్ఎస్‌బి సరస్వతి భాయ్ పాఠశాలలో శ్రీకాళహస్తి మండల లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై. న్యాయ చట్టాలపై విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన కార్యక్రమం శ్రీకాళహస్తి న్యాయవాదులు నిర్వహించారు. సందర్భంగా శ్రీకాళహస్తి న్యాయవాదులు మాట్లాడుతూ మానవ హక్కులను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు. భ్రూణహత్యలు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా. దళితులపై దాడులు జరగకుండా అడ్డుకున్నప్పుడే మానవ హక్కులను పరిరక్షించినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ. వాక్ స్వాతంత్ర్యం. సమాజంలో జీవించే హక్కులే మానవ హక్కులని తెలిపారు. ఈ హక్కులను స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా సమాజంలో అట్టడుగున ఉన్న పేద, బలహీనవర్గాలకు ప్రయోజనం కల్పించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ. విద్యా హక్కు. జీవించే హక్కు. రక్షణ హక్కు. అభివృద్ధి చెందే హక్కు. భాగస్వామ్యపు హక్కులపై అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరికైనా ఏటువంటి న్యాయపరమైన సలహాలు కావాలన్నా శ్రీకాళహస్తి న్యాయస్థానాన్ని సంప్రదిస్తే న్యాయసలహాలు అందజేస్తామన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం మండలం కేఎంపురం పంచాయతీలో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులు 8 అర్జీలు వచ్చిందని సమస్యలు త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, మండల సర్వేర్ బాబు, ఆర్ఐ కిరణ్ కుమార్, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్, వీఆర్వో తేజ, నవీన్, అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# హక్కులపై అవగాహన కలిగి పాటించేందుకు కృషి చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** మానవ హక్కులపై అవగాహన పెంచుకొని వాటిని




పాటించడంలో విద్యార్థులు కృషి చేయాలని తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) కార్యదర్శి డాక్టర్ వెంకట నారాయణ పిలుపునిచ్చారు. ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ అండ్ కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థులు ఫోటో ఎగ్జిబిషన్ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి తుడా కార్యదర్శి డాక్టర్ వెంకటనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని వివిధ చట్టాలు మానవ హక్కులను పరిరక్షించేందుకు చాలా బలంగా ఉన్నాయని, అంతేకాక, పరస్పరం మానవ హక్కులను కాపాడుకునేందుకు నైతిక విలువలు పాటించడం కీలకమని అభిప్రాయపడ్డారు.

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.మధుసూదన్, మానవ హక్కుల పరిరక్షణ అవసరంపై విలువైన ప్రసంగం చేశారు. మానవ హక్కుల రక్షణకు అనేక సంస్థలు కృషి చేస్తున్నాయని, యువత ఈ విషయంపై అవగాహన పెంచుకుని సమాజ హితానికి తమ పాత్రను నిర్వహించాలని పిలుపునిచ్చారు. వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ పైడి అంకయ్య మాట్లాడారు. తమ సంస్థ మానవ హక్కులతో పాటు బాలలు, మహిళల హక్కుల పరిరక్షణలో కృషి చేస్తోందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి, మానవ హక్కుల దినోత్సవం వంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ డాక్టర్ ఎం. నీరజ, కోఆర్డినేటర్ డాక్టర్ టి. శిరీష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించండి : ఎంపీపీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల సర్వసభ్య సమావేశంలో వచ్చిన సమస్యలన్నిటిని మండలస్థాయి అధికారులు త్వరగా పరిష్కరించాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం 11గంటలకు ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షతన జరిగింది. మొదటిగా వ్యవసాయ శాఖ అధికారి హేమలత మాట్లాడుతూ మండలంలో ఎరువులకు కొరత లేదు, వరి వేరుశనగ పంటలకు ఏమా చేసుకోవాలన్నారు. వరి పంటకు ఎకరాకు 84 రూపాయలు చెల్లిస్తే ఏదైనా పంటనష్టం జరిగినప్పుడు ప్రభుత్వం దానికి నష్ట పరిహారం చెల్లిస్తుందన్నారు. మండలంలో 546 మంది రైతుల వద్ద మట్టి నమూనా సేకరించడం జరిగిందని. వాటిని ల్యాబ్ పంపడం జరిగిందన్నారు. తుఫాన్ కారణంగా పంటలకు నష్టంజరిగితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఆర్డబ్ల్యూసీ గిరీష్ మాట్లాడుతూ మండలంలో ఆరు అంగన్వాడి కేంద్రాల్లో త్రాగునీటి సమస్య ఉందని అధికారులు దృష్టి తీసుకోవడంతో దీనికి సంబంధించి నిధులు మంజూరు అయిందని ఈ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జల జీవన్ మిషన్ దీనికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. త్రాగునీటి పైపులు లీకేజ్ ఉంటే వెంటనే మరమ్మత్ చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత






సర్పంచ్ ఇది పంచాయతీ కార్యదర్శికి ఉందన్నారు. మంచినీరు ప్రతి ఒక్కరికి అందించాలన్నారు. పిఆర్ ఏఈ దినేష్ మాట్లాడుతూ మండలంలో మంజూరైన సిమెంట్ రోడ్ నిర్మాణం దాదాపు పూర్తిగా వస్తుందన్నారు. ముక్కరవానిపల్లి స్మశాన వాటి దారి ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా అరుంధతి వాటిలో స్మశాన వాటిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ గుణవతి అధికారులు దృష్టి తీసుకోవడంతో వెంటనే పరిశీలించి ప్రతిపాదన పంపుతామన్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ రాఘవయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన గృహాలను ఈనెల ఆఖరికి పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గృహ నిర్మాణ శాఖలో నూతనంగా ఇల్లు నిర్మించుకునేవారు దరఖాస్తులు తమ కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్యాధికారి భువనేశ్వరి మాట్లాడుతూ క్యాన్సర్ పరీక్ష నిర్వహించి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు తిరుపతిలో క్యాన్సర్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకుంటున్నారన్నారు. మండలంలో మూడు డెంగ్యూ కేసులు వచ్చిందని ఆ ప్రాంతాల్లో వైద్యులు పరీక్షలు నిర్వహించి వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఇన్చార్జిఒపిఆర్డి నాగరత్నమ్మ, మండలస్థాయి అధికారులు ఉపాధ్యక్షులు మన్నెమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైకలాజికల్ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం పెయిర్ : దర్శకురాలు గోగినేని హరిత

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సరికొత్త కథనంతో చక్కటి సైకలాజికల్ ఫ్యామిలీ థ్రిల్లర్ చిత్రం పెయిర్ అని ఆ చిత్రం దర్శకురాలు డాక్టర్ గోగినేని హరిత తెలిపారు. ఈనెల 14న పెయిర్ చిత్రం విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసి స్వామిని దర్శించుకుని తిరుపతికి చేరుకున్న చిత్ర యూనిట్ మంగళవారం ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్రం ప్రమోషన్ కు శ్రీకారం చుట్టారు. ఆ చిత్రం దర్శకురాలు గోగినేని హరిత మాట్లాడుతూ తెలుగు అమ్మాయిగా ధైర్యంతో తన తొలిచిత్రంగా పెయర్ సినిమాను రూపొందించడం జరిగిందన్నారు. నటీనటుల సహకారంతో చక్కటి మ్యూజిక్, సస్పెన్స్ థ్రిల్లర్‌తో సాగే పెయిర్ చిత్రాన్ని రూపొందించ మన్నారు. శ్రీవారి ఆశీస్సులతో స్వామి పాదాల చెంత నుంచే సినిమా ప్రమోషన్ ప్రారంభించామన్నారు. అద్భుతీయంగా రూపొందిన ఈ చిత్రానికి ప్రారంభ దశలోనే జాతీయస్థాయి అవార్డులు దకడం గమనార్హం అన్నారు. లేడీ ఓరియంటెడ్ కథతో సస్పెన్స్ థ్రిల్లింగ్ తో సాగే ఈ చిత్రంలో ప్రతి పాత్ర డిఫరెంట్ రోల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందన్నారు. 14న రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదల కానున్న పెయిర్ చిత్రాన్ని కుటుంబ సమేతంగా తిలకించి ఆశీర్వదించాలని కోరారు. చిత్రం హీరోయిన్ వేదిక మాట్లాడుతూ మంచి కంటెంట్తో రూపొందించిన ఈచిత్రంలో తనకు నటిగా అవకాశం రావడం సంతోషకరమన్నారు. దర్శకురాలకు ఈ చిత్రం తొలి దర్శకత్వం అయినా ఎంతో అనుభవంతో అద్భుత రీతిలో ప్రేక్షకులను మెప్పించే విధంగా ఈ చిత్రాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చిత్రాన్ని కుటుంబ సమేతంగా తిలకించి విజయాన్ని అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నిర్మాత ఏ ఆర్ అభి, నటీనటులు సాహితీ దాసరి, సాని సల్మాన్ పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమును ఎన్.హెచ్.ఆర్, జస్టిస్ మూమెంట్ ఆద్వర్యంలో మంగళ వారం జరుపుకొన్నారు. పుస్కరించుకుని స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు మానవ హక్కుల గురించి చక్కటి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవమును డిసెంబర్ 10న జరుపుకొంటారన్నారు. ప్రతి మానవుడికి అందరితో పాటు సమానంగా జీవించే హక్కును రాజ్యాంగం కల్పించిందన్నారు.విద్యార్థి దశలో చదువుకొనే హక్కు ఉందన్నారు. జిల్లా ఇన్చార్జి ఐశ్వర్య మహిళా కార్యదర్శి కవిత,పట్టణ అధ్యక్షురాలు నౌజియాలు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థినులపై అఘాయిత్యాలు అధికమైందన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా విద్యార్థినులను పలకరిస్తే అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయినులు చెప్పే విషయాలను చక్కగా అర్థం చేసుకొని మసలుకోవాలన్నారు.ఇతరులు ఎవరైనా హక్కులకు భంగం కలిగించిన యెడల తమ మానవ హక్కుల సంఘం సభ్యులకు తెలియబరిస్తే




రక్షణ కల్పించేందుకు పూనుకొంటామన్నారు.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని కుప్పమ్మ,సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయిని సరళలు మాట్లాడుతూ మానవ హక్కులను భంగం వాటిల్లిన కోర్టులు,మానవ హక్కుల సంఘములకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. నేటి విద్యార్థినిలు విద్యతో పాటు సమాజం పట్ల అవగాహన, భాధ్యత అలవరచుకొని మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిషన్,జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షురాలు సబిత,వైస్ ప్రెసిడెంట్ హరిత,మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అలీ,మైనారిటీ పట్టణ వైస్ ప్రెసిడెంట్ వహీదాలతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఏఆర్ కుమార్‌లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏంటి

**- పార్లమెంటులో ప్రశ్నించి తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి**

**తిరుపతి రెవిన్యూ, మేజర్ న్యూస్:** భారతదేశంలోని ఎస్సీ, ఎస్టీలపై జరిగిన నేరాలు, మానవ హక్కుల ఉల్లంఘనలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి మంగళవారం లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర హెూమ్ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమాదానమిచ్చారు. ఎస్సీ, ఎస్టీపై జరిగిన నేరాల గణాంకాలు వెల్లడిస్తూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం, 2020-2022 మధ్య కాలంలో ఎస్సీలపై 158,773 నేరాలు మరియు ఎస్టీలపై 27,138 నేరాలు నమోదయ్యాయని తెలిపారు. ఈ గణాంకాలు "క్రైమ్ ఇన్ ఇండియా" అనే వార్షిక నివేదికలో ప్రచురించబడ్డాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై నేరాల నివారణకు కేంద్రం చేపట్టిన చర్యలు గూర్చి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దుర్వినియోగాలు నివారించేందుకు వివిధ పధకాలను ప్రవేశపెట్టిందని అందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. 'పోలీసు', 'పబ్లిక్ ఆర్డర్' భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్‌లోని రాష్ట్ర ప్రభుత్వ అంశాలని ఎస్సీ, ఎస్టీల పునరావాసం, బాధితులకు నష్టపరిహారం చెల్లించడం వంటి శాంతిభద్రతల పరిరక్షణ, పౌరుల జీవితాలు, ఆస్తుల రక్షణ బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల అడ్మినిస్ట్రేషన్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించేందుకు కట్టుబడి ఉందని, ఎస్సీ, ఎస్టీలకు వ్యతిరేకంగా నేరాలను సమర్థవంతంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందహాని అన్నారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న ప్రధాన చర్యల గూర్చి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నివారణ చట్టం, 1989 మరింత ప్రభావవంతంగా మరింత ఎక్కువ న్యాయం అందించడానికి, అట్రాసిటీ బాధితులకు జరిగిన అన్యాయానికి మెరుగైన పరిష్కారం చూపేందుకు ఈ చట్టం 2015 సంవత్సరంలో సవరించబడిందని తెలిపారు. ఈ సవరణలో కొత్త నేరాలు, అంచనాల పరిధిని విస్తరించడం, సంస్థాగత బలోపేతం, ప్రత్యేక ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, అట్రాసిటీ నివారణ చట్టంలోని నేరాలను విచారించేందుకు ప్రత్యేక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ల స్పెసిఫికేషన్‌లు, ప్రత్యేక న్యాయస్థానాల అధికారం, నేరాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ప్రత్యేక ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయడం ఉన్నాయని అన్నారు.



అట్రాసిటీ నివారణ చట్టంలోని సెక్షన్ 18 ఎస్సీ, ఎస్టీలపై దౌర్జన్యాల నిరోధక సవరణ చట్టం, 2018 ద్వారా సవరించబడిందని, ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు ప్రాథమిక విచారణ నిర్వహించడం లేదా నిందితుడిని అరెస్టు చేయడానికి ముందు ఏదైనా అధికారం యొక్క ఆమోదం పొందడం ఇకపై అవసరం లేదని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలు తెలిపేందుకు, చట్ట ప్రకారం వారి హక్కులను తెలుసుకోవడానికి నేషనల్ హెల్ప్‌లైన్ అగైన్స్ట్ అట్రాసిటీస్ 14566 టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నేషనల్ లెగల్ సర్వీసెస్ అథారిటీ సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ హక్కులను, చట్టాన్ని, కేంద్ర సర్దుబాటును తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. అలాగే చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించిందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం 1989 ను సమర్థవంతంగా అమలు చేయడానికి పలు చర్యలు చేపడుతుందని అందులో బాగంగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ప్రొటెక్షన్ సెల్ తోపాటుగా ప్రత్యేక పోలీస్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేయడం, ప్రత్యేక కోర్టులు, అఘాయిత్యాలకు గురైన వారికి తక్షణ పునరావాసం మరియు సహాయం అందించడం, ఇంటర్‌కాస్ట్ వివాహాలకు ప్రోత్సాహకాలు (ఒక భాగస్వామి ఎస్సీ అయితే), అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం లాంటి పలు అంశాలు ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు సంబంధించిన గ్రామాల, పట్టణాల పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందని తెలిపారు. ఈ ప్రాంతాలలో పోలీసు బలాన్ని బలోపేతం చేయాలని, అవసరమైన మౌలిక సదుపాయాలను అందించాలని సూచనలిచ్చింది. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పోలీసు సిబ్బందికి తరచుగా శిక్షణలు, కోర్సులు, వెబినార్లు నిర్వహించి, అఘాయిత్యాల నివారణ కోసం వారి సామర్థ్యాన్ని పెంచే విదంగా చర్యలు తెసుకొంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు అట్రాసిటీ నిరోధక చట్టం,పౌర హక్కుల రక్షణను సమర్థవంతంగా అమలు చేయటానికి నిరంతరం మార్గదర్శకత్వం, సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ చర్యలు ఎస్సి, ఎస్టీలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దుర్వినియోగాలు తగ్గించడంలో కీలకంగా మారాయని తెలియజేసారు.



## విజేతలకు ప్రిన్సిపల్ అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు శ్రీవే%శీ%కటేశ్వర విశ్వవిద్యాలయం మానవ హక్కులు, సామాజిక విభాగం వారు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు. బి.జాహ్నవి హెచ్ సి, డి. భీష్మిత సి ఈ ఎల్, ఎం మహాలక్ష్మి హెచ్ ఇ సి, టి.సాయి హెచ్ఈసి, బివి మౌనీషా సి ఈ సి, కే శైలజ సిఇసి, టి చందన సిఇసి, వక్తృత్వ పోటీల్లో డి గాయత్రి సిఇసి, బి వి మౌనీషా సీఈసీ, వీరందరిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అభినందించి మానవ హక్కుల ప్రాముఖ్యతని వివరిస్తూ ఒక మనిషి హుందాగా గౌరవప్రదంగా సామాజికంగా ఆర్థికంగా జీవించడమని, మానవ హక్కుల్ని కాపాడడానికి మానవ హక్కుల కమిషన్ ఉంటుందని అన్నారు. రూసో చెప్పినట్లు మానవుడు జన్మించినప్పుడు స్వేచ్ఛ జీవిగా జన్మించి శృంఖలాల బద్ధుడై ఉన్నాడని, భారత రాజ్యంలోని 21వ అధికరణ అతి ప్రాముఖ్యమైనదని ఎలా జీవించాలో తెలియజేస్తుందని పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా పరిశీలన

**- జనసేన పార్టీ శ్రీకాళహస్తి ఇంఛార్జి కోట వినుత చంద్రబాబు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో చికిత్స చెయ్యకుండా గర్భిణులకు డెలివరీలు చెయ్యకుండా వేరే హాస్పిటల్లకు రెఫెర్ చెయ్యడం పై డాక్టర్లు వ్యవహరించిన తీరుపై ప్రముఖ పత్రికల్లో వార్తలు రావడంతో శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% జన సేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా మంగళవారం ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించడం జరిగింది. సందర్భంగా రక్తం లేదని కారణం చెప్తూ నిన్న ఒక గర్భిణిని తిరుపతి కి రెఫెర్ చెయ్యడం పై డాక్టర్ ను. అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ స్టోరేజ్ రూమ్ కి వెళ్ళి పరిశీలించగా రక్తం స్టాక్ ఉందని సిబ్బంది తెలిపారు. రక్తం ఉన్నా కూడా ఎందుకు ఇలా చేశారని అడగడంతో డాక్టర్ ఇక్కడ ఎదో కమ్యూనికేషన్ గ్యాప్ అని నాకు తెలియదని మొత్తం సుపరిండెంట్ విజయలక్ష్మికి తెలుసన్నారు. 4.30 గంకి సుపరిండెంట్ ఆసుపత్రిలో లేరు. పేద ప్రజలు వచ్చే 100 పడకలు గల ఆసుపత్రిలో ఇలాంటి చర్యలు సహించమని, డాక్టర్లు వ్యవహరించే తీరుపై కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే కటిన చర్యలు తీసుకుంటామని. ఉన్నత అధికారులుకి తెలిపి సస్పెండ్ చేయిస్తామని తెలిపారు. వినుత ఆసుపత్రిలో ఉన్న పేషంట్లతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్ లో ఆపరేషన్ చెయ్యడానికి సరైన బెడ్లు, పరికరాలు లేవని తెలిపారు.



గైనిక్ డాక్టర్ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. కొన్ని పరికరాలు కొరతను తెలిపారు. తప్పకుండా సమస్యలను స్థానిక ఎమ్మెల్యేకి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కి. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలిపి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఆసుపత్రికి వచ్చే రోగులకు అక్కడ ఉన్న డాక్టర్ల వల్ల ఎలాంటి సమస్యలు ఎదురైన, అక్కడ సౌకర్యాలకి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న జనసేన పార్టీ దృష్టికి తెలుపాలని ఆసుపత్రి లో తమ ఫోన్ నంబర్ తో పాటు ఒక కంప్లైంట్ బోర్డ్ ను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## శ్రీనివాసుని దర్శించుకున్న చిన్నారులు

బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ మండలం బోజారెడ్డి రవి రెడ్డి కుమారుడు మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం తన తోటి చిన్నారులతో కలసి గ్రామంలో శ్రీనివాసుని దర్శించుకున్నారు. పెద్దల ఆశీర్వాదం తీసుకుని జన్మదిన వేడుక అనంతరం స్వామి వారిని దర్శించుకున్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణకు నిధులు మంజూరు చేయాలి

**ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట టౌన్,మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో వచ్చే ఏడాది జనవరి మొదటి వారంలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. సూళ్లూరుపేట పట్టణంలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ను తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర పండుగ ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జనవరి నెలలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కు అవసరమైన నిధులు మంజూరు చేయడంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.



## మహిళలకు హక్కులపై అవగాహన అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని, సెంటర్ ఫర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్, సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వర్సిటీలో ఏర్పాటు చేసిన సదస్సులో అంబేద్కర్ మహిళల విద్య, ఉద్యోగం ఉన్నతికి సంబంధించి రాజ్యాంగంలో వాసి అందులో మహిళలకు చేసిన సేవలు కొనియాడదగినవని రిటైర్డ్ జడ్జి, పి గుర్రప్ప తెలిపారు. మహిళా హక్కులు కూడా మానవ హక్కులే అని డైరెక్టర్ ఆచార్య డి సాయి సుజాత అన్నారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్వియు మహిళా అధ్యయన కేంద్రం, విస్తరణ కేంద్రం శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం సహకారంతో తిరుపతి బొమ్మకుంటలో మహిళా హక్కులు మానవ హక్కులే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం సెక్రటరీ శంకరి, ఎండి మురుగేష్, సీఈవో ధర్మేంద్ర, సోనిక, మునిలక్ష్మి, మహిళా అధ్యయన కేంద్రం అధ్యాపకులు డి రమణ, వి జగదీశ్వరి, కె శ్రీలత కిషోరి, మహిళా అభ్యుదయ సంఘం సభ్యులు, జి.మల్లేశ్వరమ్మ, ఎస్ వహీహ భాను, అధ్యాపకులు, విద్యార్థులు, పి. తవితా తులసి, ఇ.కోనప్రభ, ఎం. సుచరిత, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.